



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE


సంపుటి : 07 | సంచిక : 350 | అమలాపురం | ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ | గురువారం 22 ఆగస్టు 2024 | పేజీలు : 12 | వెల : 2/-


### సీబీఐ డైరెక్ట్ ఎంట్రీ
## ఆయన కోసమేనా ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో సంచలన పరిణామాలు తొందర్లో చోటు చేసుకోబోతున్నాయా అంటే అదే నిజం అన్నట్లుగా పరిణామాలు కనిపిస్తున్నాయి. సీబీఐని ఏపీలోకి ఎంట్రీ ఇచ్చేలా అనుమతిస్తూ టీడీపీ కూటమి ప్రభుత్వం కీలకమైన నిర్ణయం తీసుకుంది. దాంతో రాజమార్గాన సీబీఐ ఏపీలో అడుగుపెట్టనుంది. లేకపోతే కోర్టుల ఆదేశంతోనే సీబీఐ ఏపీలోకి రావాల్సి ఉండేది. మరి ఈ నిర్ణయం ఇపుడే ఎందుకు తీసుకున్నారు అన్న దాని మీద పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. ఏపీలో మిగతా 2లో..

### ఉక్రెయిన్ పర్యటనలో ప్రధాని మోడీ
## మరో సాహస యాత్ర



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్** ఒకటి తర్వాత ఒకటి చొప్పున విదేశీ పర్యటనలు చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.. అత్యంత సాహసోపేతంగా ఉక్రెయిన్ టూర్ ను ఎంచుకోవటం తెలిసిందే. మరో రెండు రోజుల్లో (ఆగస్టు 23న) ఉక్రెయిన్ దేశాధ్యక్షుడు జెలెన్ స్కీతో భేటీ కోసం ఆయన పెద్ద రిస్కే తీసుకుంటున్నారా? అన్నది చర్చగా మారింది. ఎందుకంటే.. ఆ దేశ రాజధాని కీవ్ కు చేరుకోవటానికి మిగిలిన దేశాధినేతల మాదిరి విమానంలో కాకుండా ట్రైన్ జర్నీలో రాజధాని కీవ్ కు చేరుకోనున్నారు. ఇందుకోసం పది గంటలకు పైగా ఆయన ట్రైన్ మిగతా 2లో..



### ఏపీలో 5 బిలియన్ డాలర్స్ గ్రీన్ ఎనర్జీ
# పెట్టుబడులు

*ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు ప్రముఖ సంస్థలు ముందుకు వచ్చాయి. పునరుత్పాదక ఇంధన పెట్టుబడులకు ఉత్తమ గమ్యస్థానాలలో ఒకటిగా పరిగణించబడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 5 బిలియన్ల యూఎస్ డాలర్ల గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులు పెట్టేందుకు గ్లోబల్ ఇన్వెస్టింగ్ సంస్థ బ్రూక్‌ఫీల్డ్, యాక్సిస్ ఎనర్జీ ప్రమోట్ చేసిన క్లీన్ ఎనర్జీ ప్లాట్‌ఫారమ్ ఎవ్రెన్ ముందుకొచ్చింది.*

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ...చివాలయంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుతో బ్రూక్‌ఫీల్డ్, యాక్సిస్ యాజమాన్య బృందం పాటు ఇంధన శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రంలో దశలవారీగా 3500 మెగావాట్ల సోలార్ , 5500 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఎవ్రెన్ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. వీటిలో 3000 మెగావాట్ల ప్రాజెక్టులకు ఇప్పటికే రాష్ట్రంలో శంకుస్థాపన జరిగిందని, 2026 చివరి నాటికి ఆ ప్రాజెక్టులు ప్రారంభమవుతాయని తెలిపారు . పునరుత్పాదక ఇంధన పెట్టుబడుల ప్రణాళికలే కాకుండా, ఇంటిగ్రేటెడ్ మాడ్యూల్ తయారీ, పంప్డ్ స్టోరేజ్, బ్యాటరీ స్టోరేజ్, ఈ -మొబిలిటీ, గ్రీన్ అమ్మోనియా వంటి వాటిలో రాష్ట్రంలో అదనపు అవకాశాలను ఎవ్రెన్ అన్వేషిస్తోందన్నారు. జగన్‌కు డేంజర్ బెల్..సీబీఐ ఎంట్రీకి చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనువైన విధానాలను అమలుచేస్తోందని , పెట్టుబడిదారులకు, ప్రజలకు ఈజ్ ఆఫ్ డూయింగ్ మిగతా 2లో..

### జగన్ గడ్డపై నుంచే
## పవన్ పర్యటన



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. కీలక నిర్ణయాలను తీసుకుంటోంది. గ్రామీణాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఈ క్రమంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిపారుదల మంత్రిత్వ శాఖలను పర్యవేక్షిస్తోన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఓ అడుగు ముందుకేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో కూడా మిగతా 2లో..

## ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

4

## హరీష్ వలలో రేవంత్ ?



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** రుణమాఫీ. గత నెల రోజులుగా ఈ వ్యవహారం తెలంగాణ ప్రభుత్వాన్ని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నది. డిసెంబరు 9న ఒకేసారి రూ.2 లక్షల రైతుల రుణాలను మాఫీ చేస్తాం అని అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీ ఇది. ఇక రేవంత్ ఓ అడుగు ముందుకు వేసి కేసీఆర్ రూ.లక్ష మాత్రమే రుణమాఫీ అన్నాడు. మాఫీ అయిన వాళ్లు ఒకటి కాదు రూ.2 లక్షలు రుణం తెచ్చుకోండి అంటూ పిలుపునిచ్చాడు. ఎన్నికల్లో అధికారం దక్కించుకున్న తర్వాత సహజంగానే కాంగ్రెస్ ప్రభుత్వం మిగతా 2లో..

## సామాజిక వర్గాలకు షర్మిల దూరం ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల ఒంటరిగానే నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఒంటరిగానే ముందుకు సాగుతున్నారు. ఎక్కడా కూడా పెద్దగా ఎవరినీ కలుపుకుని పోవట్లేదు. తనకు వచ్చిన ఆలోచనను తాను మెచ్చిన నిర్ణయాన్ని నేరుగా అమలు చేసేందుకు లేదా అధిష్టానానికి చెప్పి ఒప్పించేందుకు ఆమె ప్రయత్నిస్తున్నారు. అలాగే వ్యవహరిస్తున్నారు కూడా. ఇది కీలకమైన సామాజిక వర్గాలకు ఇబ్బందిగా మారింది. ఉదాహరణకు కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రాష్ట్రంలో రెడ్డి సామాజిక వర్గం అండగా ఉంది. రెడ్డి మిగతా 2లో..

### అమెరికాలో అన్నింట్లోనూ
## భారతీయులు మహా మేటి



**వాషింగ్టన్ :** అమెరికా అంటే అందరికీ కలల దేశం.. పక్కనున్న మెక్సికో నుంచి ఎక్కడో ఉన్న జపాన్ వరకు అమెరికా అంటే మహా మోజు.. అందులోనూ అగ్ర రాజ్యంగా మారిన అమెరికా చెప్పినదే నేడు శాసనం. ఆర్థికంగా అత్యంత బలమైన శక్తిగా ఎదిగిన అమెరికాలో మరి భారతీయుల పాత్ర లేకుండా ఉంటుందా..? ఎప్పుడు మొదలైందో తెలియదు కానీ.. భారత్ నుంచి అమెరికాకు వలస వెళ్లడం మాత్రం ఓ వందేళ్ల కిందట నుంచి ఉందనుకోవచ్చు. ఈ క్రమంలోనే భారతీయుల జనాభా అగ్రరాజ్యంలో అరకోటికి చేరింది. అమెరికాను ఇప్పుడంటే అగ్ర రాజ్యం అంటున్నారు. కానీ, ఈ స్థాయికి రావడానికి ముందే.. అంటే అమెరికాకు పోటీగా దీటైన సోవియట్ రష్యా ఉన్నప్పుడే మనవాళ్లు ఆ దేశం బాట పట్టారు. అంటే.. అమెరికా అగ్ర రాజ్యంగా ఎదుగుతున్న క్రమంలో మనవాళ్లు మిగతా 2లో..

### గ్రూప్ 1 పరీక్షపై మంత్రి లోకేష్‌కు
## విద్యాశాఖ మంత్రి కీలక వినతి



**గుంటూరు, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీపీఎస్సీ గ్రూప్ 1 పరీక్ష రాసిన విద్యార్థుల ఎంపికకు సంబంధించి వైద్యారోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఇవాళ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు కీలక విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో విద్యార్థులతో పాటు పలు వర్గాల నుంచి వినతులు వస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడంతో ఇవాళ వైద్యారోగ్యమంత్రి సత్యకుమార్ యాదవ్ స్వయంగా ఎక్స్ లో ఓ పోస్టు పెట్టారు. మంత్రి నారా లోకేష్ జోక్యం చేసుకోవాలని ఆయన మిగతా 2లో..

## నాకు ఫాంహౌజ్ లేదు

### పొంగులేటి ఫాంహౌజ్ అక్రమం..కేటీఆర్ గట్టి ఆరోపణ



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలంగాణలో ఇప్పుడు చర్చనీయాంశం హైడ్రా.. ముఖ్యంగా హైదరాబాద్ లో హైడ్రా హడలెత్తిస్తోంది.. చెరువులను ఆక్రమించి నిర్మించిన కట్టడాలను కూల్చివేస్తోంది. దీంతో ప్రముఖుల భవనాలు నేలమట్టం అవుతున్నాయి. ఇటీవల ఆదివారం చేపట్టిన కూల్చివేతల్లో కేంద్ర మాజీ మంత్రికి చెందిన ఫాం హౌజ్ కూడా ఉండడం గమనార్హం. అయితే, హైడ్రా మిగతా 2లో..

### మూడు రాజధానుల దారిలోనే
## వైసీపీ సాగుతుందా ?



**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్** వైసీపీ మూడు రాజధానుల విధానంతో ఇంకా ఉందా అంటే ఆ పార్టీ ఈ రోజు వరకూ స్టాండ్ మార్చుకున్నట్లు ఎక్కడా ఓపెన్ స్టేట్మెంట్ ఇవ్వలేదు. దాని మీద క్లారిటీ కోసం మీడియా వైసీపీ సీనియర్ నేత, కొత్తగా ఎమ్మెల్సీ అయిన బొత్స సత్యనారాయణను ప్రశ్నించినప్పుడు ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. మూడు రాజధానుల విధానం నుంచి మేము మార్చుకున్నట్లు మీకు చెప్పలేదు కదా అని ఎదురు ప్రశ్నించారు. ప్రస్తుతానికి అయితే ఆ విధానం మూడు రాజధానులు అని ఆయన నొక్కి చెప్పారు. ఒకవేళ మేము ఏమైనా మార్చుకుంటే మీడియాకే మొదట చెబుతామని అన్నారు. మా విధానం మిగతా 2లో..

## ఉచితాలకు టీడీపీ కూటమి మంగళం ?




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చి రెండున్నర నెలలు అయింది సూపర్ సిక్స్ ఊసు అయితే లేదు. అందులో చెప్పినది ఏ ఒక్కటీ అమలు దిశగా అడుగులు పడ లేదు. త్వరలో అంటూ మంత్రులు ఇతర పెద్దలు చెబుతూ వస్తున్నారు. మరో వైపు చూస్తే గత వైసీపీ ప్రభుత్వం ఏపీని సర్వనాశనం చేసింది అని కూటమి పెద్దలు అంటు న్నారు. ఏపీలో ఆర్థిక వ్యవస్థ దారుణంగా ఉందని చెబుతున్నారు. ఇవన్నీ జనాలకు ఎంతవరకూ పడతాయో తెలియదు కానీ సూపర్ సిక్స్ మీద మాత్రం కూటమి చెప్పడం లేదు అన్న బాధ వెలితి అయితే నిండుగా జనంలో ఉంది. జూన్ 12న ఏపీలో కొత్త విద్యా సంవత్సరం ఆరంభం అయింది. ఇప్పటికి రెండున్నర నెలలు గడిచింది. మరో నెల గడిస్తే క్వార్టర్లీ పరీక్షలు వచ్చేస్తాయి. ఇప్పటికి తల్లికి వందనం అన్న పథకం గురించి అయిపూ అజా లేదని అంటున్నారు. ఒక ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికీ ఇస్తామని చెప్పారు. కానీ ఇపుడు ఆ పథకం ఎక్కడ ఉందో తెలియడం లేదు. ఇది భారీ బడ్జెట్ హామీ కాబట్టే వెనక్కి పెట్టారు అని అంటున్నారు. అదే విధంగా ఉచిత గ్యాస్ సిలిండర్లు ఏడాదికి మూడు అని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చినప్పటికే మూడు రెండున్నర నెలలు ఈ ఆర్థిక సంవత్సరంలో గడచిపోయాయి. మిగిలిన నెలలలో అయినా ఈ పథకం అమలు అవుతుందా అన్నది చూడాల్సి ఉంది అంటున్నారు. ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అన్నారు. అయితే ఈ పథకం విషయంలోనూ ఏమీ చెప్పడం లేదు. అలాగే 18 ఏళ్ళు నిండిన మహిళలకు నెలకు 1500 రూపాయలు అని కూడా చెప్పారు. ప్రతీ మిగతా 2లో..

### టీడీపీ - వైసీపీల
## ట్విట్టర్ వార్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** గత ప్రభుత్వ హయాంలో గుడ్డు పురాణం చెప్పి "గుడ్డు మంత్రి" గా వైసీపీ నేత ఒకరు నెట్టింట ట్రోలర్స్ కి బంగారు గుడ్డు పెట్టే బాతులా మారిన సంగతి తెలిసిందే! దీంతో.. ఒకానొక టైమ్ లో ఆయనను నెటిజన్లు ఓ ఆటాడేసుకున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో తాజాగా వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎగ్ ఫఫ్స్ పై రూ.3.6 కోట్లు ఖర్చు చేశారంటూ ఓ జాతీయ మీడియాకు చెందిన జర్నలిస్ట్ ఎక్స్ లో చేసిన పోస్ట్ ఇప్పుడు రచ్చ రచ్చగా మారింది. అవును... గత ప్రభుత్వ హయాంలో ఎగ్ పఫ్స్ పై రూ.3.6 కోట్లు ఖర్చు చేశారని.. ఏపీ సీఎంవో కార్యాలయం మిగతా 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## ఆయన కోసమేనా ?

సీబీఐ డైరెక్ట్ ఎంట్రీ అన్నది ఎవరి కోసం అంటే దాని మీదనే హాట్ హాట్ గా పొలిటికల్ డిస్కషన్ సాగుతోంది. సీబీఐ పవర్ ఫుల్ దర్యాప్తు సంస్థ. ఏపీలో చాలా కేసులను సీఐడీకి అప్పగించి దర్యాప్తు చేయిస్తోంది కూటమి ప్రభుత్వం. అలాగే ఏసీబీ కూడా కొన్ని కేసులు చూస్తోంది. అయితే పొలిటికల్ గా హై ప్రొఫైల్ కేసులు బిగ్ షాట్స్ కి సంబంధించిన కేసులు సీబీఐకి అప్పగిస్తారు అన్న చర్చ కూడా సాగుతోంది. ఏసీబీ, సీఐడీల ద్వారా బిగ్ షాట్స్ కేసులు విచారణకు అప్పగించినా ఏదో నాటికి బెయిల్ వస్తుంది కానీ సీబీఐ నమోదు చేసి దర్యాప్తు చేసిన కేసులు అయితే ఒక పట్టాన బెయిల్ రాదు అని అంటున్నారు. ఆ కేసుల తీవ్రత దృష్ట్యా కూడా దేశంలోని అత్యున్నత సంస్థకు అప్పగించాలని కూడా ఆలోచిస్తున్నారుట. ఏపీ మాజీ సీఎం వైసీపీ అధినేత జగన్ కి సంబంధించిన కేసులను సీబీఐకి అప్పగించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోందని అందుకే సీబీఐ డైరెక్ట్ ఎంట్రీకి అనుమతి ఇచ్చారు అని టాక్ నడుస్తోంది. ఆ విధంగా జగన్ చుట్టూ ఉచ్చు బిగించేందుకే ఇదంతా అని అంటున్నారు. సీబీఐకి అనుమతి ఇవ్వడం అన్నది జగన్ తో పాటు వైసీపీలో కొందరు బిగ్ షాట్స్ కోసమే అని గుసగుసలు అయితే వినిపిస్తున్నాయి. ఇక కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చాలా శాఖలకు సంబంధించి గత ప్రభుత్వంలో అవినీతి అవకతవకలు చోటు చేసుకున్నాయన్న ఆరోపణల మీద చాలా కేసులను సీఐడీకి అప్పగించింది. అందులో లిక్కర్ స్కాం తో పాటు ఇసుక స్కాం, ఆడుదాం ఆంధ్రా అలాగే ఫైబర్ నెట్ కి సంబంధించిన కేసులు ఉన్నాయి. అయితే ఇపుడు సీబీఐకి ఏ కేసులు అప్పగిస్తారు అన్నదే చర్చగా ఉంది. చాలా ముఖ్యమైన కేసులనే సీబీఐకి అప్పగించి విచారణ చేయిస్తారు అని అంటున్నారు ఎటూ కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉంది. ఆ ప్రభుత్వంలో టీడీపీ కీలక భాగస్వామిగా ఉంది కాబట్టి సీబీఐ కేసుల ఉచ్చు బిగిస్తే జగన్ అండ్ కో తప్పించుకోవడం కష్టం అన్న భావన వ్యక్తం అవుతోంది. ఈ విధంగా ప్రత్యర్థిని రాజకీయంగా ఇబ్బందుల పాలు చేయడంతో పాటు తమ చేతికి మట్టి అంటకుండా చేసుకోవడం ద్వారా ఎలాంటి కక్ష సాధింపు చర్యలు లేవు అని చెప్పుకోవడానికి సీబీఐకి ఏపీలో డైరెక్ట్ ఎంట్రీకి చాన్స్ ఇచ్చారని ప్రచారం అయితే పెద్ద ఎత్తున సాగుతోంది. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ సంగతి తీసుకుంటే ఆయన మీద కేంద్ర దర్యాప్తు సంస్థలు కేసు ఫైల్ చేయడంతో ఆయనకు బెయిల్ రాకుండా నెలల తరబడి జైలు గోడల మధ్యన ఉన్నారని గుర్తు చేస్తున్నారు.

## మరో సాహస యాత్ర

జర్నీ చేయనున్నారు. ఈ ట్రైన్ అల్లాటప్పా కాదు. అత్యంత విలాసవంతమైన.. సురక్షితమైన ట్రైన్ గా చెబుతున్నారు. ట్రైన్ ఫోర్సు వన్ లో ప్రధాని మోడీ ప్రయాణిస్తున్నట్లుగా పేర్కొంటున్నారు. గడిచిన ముప్ఫై ఏళ్లలో భారత ప్రధాని ఒకరు ఉక్రెయిన్ లో పర్యటించటం ఇదే తొలిసారి. గడిచిన కొంతకాలంగా రష్యా - ఉక్రెయిన్ మధ్య యుద్ధం జరుగుతున్న వేళలో.. రష్యా అధినేత పుతిన్ కు అత్యంత సన్నిహిత మిత్రుడిగా పేరున్న నరేంద్ర మోడీ ఇప్పుడు ఉక్రెయిన్ లో పర్యటిస్తున్న వైనం ఒక ఎత్తు అయితే.. ఉక్రెయిన్ అధినేత జెలెన్ స్కీను కలవటం కోసం ట్రైన్ జర్నీ చేసేందుకు మోడీ డిసైడ్ కావటం ఆసక్తికరంగా మారింది. ఉక్రెయిన్ రాజధాని కీవ్ కు చేరుకోవటానికి ట్రైన్ లో వెళుతున్న మోడీ.. రాను, పోను జర్నీ కోసం ఏకంగా 20 గంటల పాటు వెచ్చించటం గమనార్హం. ఇక.. ఈ ట్రైన్ విశేషాల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఎందుకంటే దీన్ని ట్రైన్ అనే కంటే.. విలాసవంతమైన.. సౌకర్యవంతమైన కదిలే ఇంద్ర భవనంగా చెప్పాలి. అత్యంత భద్రతతో పాటు.. విలాసవంతమైన కాబిన్లు ఉంటాయి. మీటింగ్ లకోసం పెద్ద పెద్ద టేబుల్స్.. సోఫా.. టీవీతో పాటు రెస్టు తీసుకోవటానికి అవసరమైన విలాసవంతమైన బెడ్రూం కూడా ఉంది. యుద్ధం జరుగుతున్న తాజా పరిస్థితుల్లో ఈ ట్రైన్ ను నడపటం అంత తేలికైన విషయం కాదు.

## పెట్టుబడులు

బిజినెస్ లో సమయానుకూల అనుమతులతో పాటు పారదర్శకతను ప్రోత్సహించేందుకు , రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని కల్పిస్తుందని అన్నారు. ఇంధన రంగం లో పెట్టుబడులను సాకారం చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో నూతన అవకాశాలకు, ఉద్యోగ కల్పనకు, స్థిరమైన అభివృద్ధి సాదించేందుకు పుష్కలంగా అవకాశాలున్నాయన్నారు. సౌర, పవన ఇంధన వనరులతో పునరుత్పాదక ఇంధన ఉత్పత్తికి ఏపీ లో ఆకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు . సోలార్ పార్కులు, రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్‌లు, పంప్డ్ హైడ్రో స్టోరేజీ ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రభుత్వం ఇప్పటికే చర్యలు తీసుకుంటోందని ఇంధన శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. సుమారు 1 ట్రిలియన్ యు ఎస్ డాలర్లతో ప్రపంచవ్యాప్తంగా 2,40,000 మంది ఉద్యోగులతో ఇన్వెస్ట్మెంట్ మేనేజ్మెంట్‌లో బ్రూక్‌ఫీల్డ్ గ్లోబల్ లీడర్‌గా ఉందని బ్రూక్ ఫీల్డ్ అధికారులు తెలిపారు. బ్రూక్‌ఫీల్డ్ రెన్యూవబుల్స్ పునరుత్పాదక ఇంధనాన్ని , ప్రపంచ ఇంధన పరివర్తన , వాతావరణ పరివర్తన కు సంబంధించిన కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడానికి 100 బిలియన్ యూఎస్ డాలర్లతో ఐదు ఖండాలలో విస్తరించి ఉన్న హైడ్రో, పవన, సౌర, స్టోరేజి , విద్యుత్ పంపిణి వంటి వాటిలో 7,000 కంటే ఎక్కువ విద్యుత్ ఉత్పాదక సౌకర్యాలలో 33,000 మెగావాట్లకు మించి ఉత్పాదక సామర్థ్యం కలిగి ఉందన్నారు. బ్రూక్‌ఫీల్డ్ రెన్యూవబుల్స్ 5 ఖండాలలో విస్తరించి ఉన్న బహుళ పునరుత్పాదక సాంకేతికతలలో 155,000 మెగావాట్ల గ్లోబల్ డెవలప్మెంట్ పైప్‌లైన్‌ను కలిగి ఉందన్నారు. బ్రూక్‌ఫీల్డ్ సంస్థ, దశాబ్దానికి పైగా నైపుణ్యం కలిగిన క్లీన్‌టెక్ కంపెనీ అయిన యాక్సిస్ ఎనర్జీ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో బలమైన భాగస్వామ్యాన్ని ఏర్పరుచుకుందని , 2019లో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అమలు చేసి, 1.8 సౌర, పవన ప్రాజెక్టులను విజయవంతంగా అభివృద్ధి చేసిందని తెలిపారు. దేశంలో క్లీన్ ఎనర్జీ ఇన్వెస్ట్‌మెంట్‌లను ముందుకు తీసుకు వెళ్లేందుకు బ్రూక్‌ఫీల్డ్, యాక్సిస్ ఎనర్జీ మధ్య 51:49% హోల్డింగ్ తో ఎవ్రెన్ సంస్థను ఏర్పాటు చేయటం జరిగిందని విరించారు. ఉద్యోగాల కల్పన, పన్ను సహకారం ద్వారా రాష్ట్ర ఆర్థిక వృద్ధికి ఈ పెట్టుబడులు ఎంతగానో తోడ్పడతాయని, ఈ పెట్టుబడి ప్రణాళికలు ఆంధ్రప్రదేశ్‌లో ఇంధన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, ప్రపంచ ఇంధన పరివర్తనకు సహాయపడటంలో ఎవ్రెన్ నిబద్ధతను తెలియచేస్తుందని, అలాగే క్లీన్ ఎనర్జీ పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్‌ను వారి ప్రధాన గమ్యస్థానంగా మారుస్తుందని బ్రూక్‌ఫీల్డ్ అధికారులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌లతో సమావేశం అయిన వారిలో బ్రూక్ ఫీల్డ్ మేనేజింగ్ డైరెక్టర్లు నావల్ సైనీ, ముర్తాష్ మనీక్షణ, ఎవ్రెన్ సంస్థ ఎండీ రవి కుమార్ రెడ్డి, సీఈఓ సుమన్ కుమార్, యాక్సిస్ సీఈఓ శ్రీ మురళి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డీవీవీ సత్య ప్రసాద్ లు ఉన్నారు.

## పవన్ పర్యటన

గ్రామసభలను నిర్వహించాలని నిర్ణయించారు. రాష్ట్రంలో మొత్తం 13,326 పంచాయతీలు ఉండగా.. వాటన్నింట్లోనూ ఒకేరోజు ఒకేసారి గ్రామసభలను నిర్వహించేలా పవన్ కల్యాణ్ చర్యలను తీసుకున్నారు. ఈ నెల 23వ తేదీన వాటిని ఏర్పాటు చేయాలంటూ ఇదివరకే అధికార యంత్రాంగ్రాన్ని ఆదేశించారు. దీనికి సంబంధించిన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి అవుతున్నాయి. గ్రామసభల్లో చదవాల్సిన నోటీసుల కూడా సిద్ధం అయ్యాయి. వచ్చే అయిదు సంవత్సరాలలో గ్రామాల్లో 17,500 కిలోమీటర్ల మేర సిమెంట్ రోడ్లను వేయడం, 10,000 కిలోమీటర్ల మేర మురుగు కాలువలు నిర్మించడం, ప్రతి ఇంటికీ మంచినీరు అందించాలని చంద్రబాబు- పవన్ కల్యాణ్ ప్రభుత్వం నిర్దేశించుకుంది. అలాగే- గ్రామాల్లో చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాలన్నింటినీ కూడా అక్టోబరు 2వ తేదీ నుంచి పునఃప్రారంభించబోతోంది. ఆయా పనులను గ్రామసభల సందర్భంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టాల్సిన పనుల ఆమోదం, వేతనాలను కోరే హక్కు, అర్హతల గురించి ప్రజలకు వివరించడం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రతిపాదించిన పనులపై అక్కడికక్కడే సమీక్షించడం వంటివి ఈ గ్రామసభల్లో చర్చిస్తారు. ఈ గ్రామసభల్లో పవన్ కల్యాణ్ పాల్గొననున్నారు. గ్రామసభల ప్రారంభ తేదీ అయిన 23వ తేదీన అన్నమయ్య రాయచోటి జిల్లాలో పర్యటించనున్నారు. జిల్లాలోని మైసూరావారి పల్లిలో నిర్వహించే గ్రామసభకు హాజరు కానున్నారు. అనంతరం రాజంపేట అన్నమయ్య డ్యాం వరద బాధిత గ్రామమైన పులపుత్తూరుకు వెళ్తారు. బాధిత కుటుంబాలను పలకరిస్తారు.

## హరీష్ వలలో రేవంత్ ?

మీద ఈ విషయంలో వత్తిడి పెరిగింది. బీఆర్ఎస్ నుండి కూడా దీనిపై విమర్శలు మొదలయ్యాయి. ఈ లోపు పార్లమెంట్ ఎన్నికలు రావడంతో ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి ఆగస్ట్ 15న రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తానని తెలంగాణలోని అన్ని దేవుళ్ల మీద ఒట్టేసి చెప్పాడు. ఎన్నికల తర్వాత మరింత వత్తిడి పెరిగింది. వాస్తవంగా బీఆర్ఎస్ తొలి ప్రభుత్వంలో ఇచ్చిన హామీ మేరకు రూ.లక్ష వరకు రుణాలు రూ.16,144 కోట్లు నాలుగు విడతల్లో చేశారు. రెండోసారి హామీ ఇచ్చినా కరోనాతో నిధుల సమస్య ఏర్పడింది. రూ.లక్ష వరకు రుణాలు రూ.19,440 కోట్లకు గాను రూ.13,000.51 కోట్లు చెల్లించారు. రుణమాఫీ ఒకేసారి చేయడం అసాధ్యం కావడంతో పాటు, మిగిలిన పథకాల అమలుకు సమస్యలు వస్తాయనే బీఆర్ఎస్ హయాంలో విడతల వారీగా చేశారు. అయితే శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.41 వేల కోట్ల రుణమాఫీని రూ.31 వేల కోట్లకు కుదించి మాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పింది. ఇది అసాధ్యం అని తెలిసి బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు రుణమాఫీ చేస్తే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరాడు. హరీష్ రావు సవాల్ ను అంచనా వేయడంలో సీఎం రేవంత్ గురి తప్పాడు. రైతుభరోసా కింద రూ.15 వేల కోట్లను పక్కన పెట్టినా రుణమాఫీ సాధ్యం కాలేదు. మూడు విడతల్లో రూ.17,869 కోట్లు రుణమాఫీ చేసి రుణమాఫీ పూర్తయిందని సీఎం హోదాలో రేవంత్ ప్రకటించడంతో రైతుల్లో గందరగోళం చెలరేగింది. రాష్ట్రవ్యాప్తంగా రైతులు రోడ్డెక్కి శవయాత్రలకు దిగడంతో ప్రభుత్వంలో గందరగోళం రేగింది. దీంతో మరో 12 వేల కోట్లు రుణమాఫీ చేస్తామని, సాంకేతిక కారణాలు, రైతులను గుర్తించడంలో పొరపాట్ల మూలంగా సమస్య ఏర్పడిందని మంత్రులు మీడియా సమావేశాలు పెట్టి సర్దిచెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు రూ.17 వేల కోట్లు రుణమాఫీ చేసినా అందరు రైతులకు కాకపోవడం, రుణమాఫీ కాని రైతులు ఎక్కువగా ఉండడంతో రుణమాఫీ విషయంలో విమర్శలతో పాటు, రైతుభరోసా ఇవ్వకుండా నిధులు మళ్లించారని అపవాదు మీదపడింది. రుణమాఫీ విషయంలో ఎలాంటి కసరత్తు చేయకుండా సవాళ్లు విసిరారని ఒక వాదనతో పాటు, వ్యూహాత్మకంగా హరీష్ రావు విసిరిన వలలో రేవంత్ చిక్కారని మరో వాదన వినిపిస్తుంది.

## సామాజిక వర్గాలకు షర్మిల దూరం ?

సామాజిక వర్గం లేకపోతే కాంగ్రెస్ పార్టీ అసలు లేనేలేదనే మాట అప్పుడు వినిపించింది. ఇప్పుడు కూడా అదే వినిపిస్తోంది. అలాంటి రెడ్డి సామాజిక వర్గాన్ని చేరువ చేసుకోవడంలో షర్మిల పూర్తిగా విఫలమవుతున్నారు. ఇప్పటివరకు ఉన్న పాత రెడ్లు కూడా దూరమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. నిజానికి 2014- 2019 ఎన్నికల్లో రెడ్డి సామాజిక వర్గం జగన్మోహన్ రెడ్డిని నమ్ముకుని ఆయన వెంట నడిచింది. ఆయనకు అండగా నిలబడింది. పార్టీ అధికారంలోకి వచ్చేందుకు వారు ఆర్థికంగా వ్యక్తిగతంగా కూడా వైసీపీకి ఎంతో ఉపకరించారు. అయితే ఆయన అనుసరించిన విధానాలను గమనించి 2024 ఎన్నికల్లో ఆయనకు దూరమయ్యారు. ఈ నే పథ్యంలోనే కాంగ్రెస్ పార్టీ షర్మిలకు పగ్గాల అప్పగించింది. వైసీపీకి దూరమైన రెడ్డి సామాజిక వర్గం ఓట్లను, రెడ్డి సామాజిక వర్గం నాయకులను చెరువ చేసేందుకు పార్టీని బలోపేతం చేసేందుకు ఆమె ఉపకరిస్తారని భావించింది. కానీ ఇప్పటివరకు ఒక్కసారంటే ఒక్కసారి కూడా నేరుగా రెడ్డి సామాజిక వర్గం నాయకులతో కానీ వారి సమస్యలను తెలుసుకోవడంలో గాని షర్మిల ప్రయత్నం కూడా చేయలేదు. దీంతో ఇప్పుడు వైసీపీకి దూరమైన రెడ్డి సామాజిక వర్గం ఇతర పార్టీల వైపు ముగ్గు చూపుతున్నారే తప్ప షర్మిల వైపు రాకపోవడం, షర్మిలకు మద్దతుగా మాట్లాడకపోవడం, షర్మిలకు అండగా నిలబడకపోవడం ఆసక్తిగా మారింది. నిజానికి షర్మిల కనుక అందరినీ కలుపుకొని పోయి ఉంటే అప్పట్లో వైఎస్ ను అనుసరించిన రెడ్డి సామాజిక వర్గం నాయకులు ఏపీలో ఆమెను అనుసరించే అవకాశం ఉంది. కానీ ఈ చిన్న అవకాశాన్ని ఆమె సద్వినియోగం చేసుకోకపోవడంతో కీలకమైన వర్గం అంటీ మొట్టనట్టే వ్యవహరిస్తుండడం గమనార్హం.

## భారతీయులు మహా మేటి

చాలా కీలక పాత్ర పోషించారని చెప్పవచ్చు. అలా అక్కడ మొదలై ఇప్పుడు అమెరికా అధ్యక్ష పదవికి ఓ భారత సంతతి మహిళ పోటీ పడే స్థాయికి చేరారు. ఎంతైనా ఇది విశేషమే కదా..? ఇక ఈ ఏడాది చివరలో జరగనున్న అమెరికా ఎన్నికల సందర్భంగా అక్కడి భారతీలయు ప్రగతిని చాటే నివేదికను 'ఇండియాస్పోరా' సంస్థ వెల్లడించింది. దీనికి 'చిన్న జాతి.. పెద్ద సహకారం.. అవధుల్లేని ప్రగతి: అమెరికాలో భారతీయులు (స్మాల్ కమ్యూనిటీ.. బిగ్ కాంట్రిబ్యూషన్స్.. బౌండ్ లెస్ హొరైజన్స్): ద ఇండియన్ దయాస్పోరా ఇన్ అమెరికా' అనే పేరు పెట్టింది. దాని ప్రకారం.. అమెరికాలో భారతీయులు/భారతీయ సంతతివారు 51 లక్షల మంది ఉన్నారు. మొత్తం దేశ జనాభాలో వీరు ఒకటిన్నర శాతం. 51 లక్షలమందిలో 22 లక్షల మంది వరకు 2010 తర్వాత వెళ్లినవారే. మిగిలిన వారిలో 30 శాతం మంది వై2కె అంటే.. 2000 కంటే ముందు వెళ్లారు. మిగిలిన 25 శాతంలో కొందరు ఇటీవలే వెళ్లగా.. మిగతావారు అక్కడే పుట్టినవారు. అమెరికాలో భారతీయులు అత్యధికంగా నివసించే రాష్ట్రాలు న్యూయార్క్, కాలిఫోర్నియా, టెక్సాస్ ప్రైవేటు వ్యక్తులు స్థాపించిన స్టార్టప్ లు అంటే.. యూనికార్న్ స్టార్టప్ లు. అమెరికాలో ఇలాంటివి 648 ఉన్నాయి. వీటిలో 72 భారత్ నుంచి వలస వెళ్లినవారు స్థాపించినవే. వీటి విలువ 195 బిలియన్ డాలర్లు (రూ.16.38 లక్షల కోట్లు). ఇక వీటిలో 55 వేల మంది పనిచేస్తున్నారు. యూనికార్న్ స్టార్టప్ ల ఉద్యోగుల్లో ఇది 13 శాతంతో సమానం.

**ఆతిథ్యంలో మేటి :** భారతీయులు అంటేనే అతిథులను గౌరవించేవారు. ఆతిథ్యం రంగంలో పేరుమోసినవారు. ఇది అమెరికాలోనూ కొనసాగిస్తున్నారు. అక్కడి 60 శాతం హొటళ్లను భారతీయ అమెరికన్లే నిర్వహిస్తున్నారు. వీటి సంత్సరానికి 700 బిలియన్ డాలర్ల (రూ.58.8 లక్షల కోట్లు) వ్యాపారం జరుగుతోంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా 40 లక్షల మందికి ఉపాధి దొరుకుతోంది. ఇక హొటళ్లు మనవాళ్లే నడుపుతుంటే.. కిరాణం దుకాణాలు మనవి కాకుండా పోతాయా? అగ్ర రాజ్యంలో 35% నుంచి 50% దాకా గ్రాసరీ స్టోర్లు భారతీయ అమెరికన్లవే. వీటి ద్వారా ఏటా 350 బిలియన్ డాలర్ల (రూ.29.4 లక్షల కోట్లు) నుంచి 490 బిలియన్ డాలర్ల (రూ.41.16 లక్షల కోట్లు) వ్యాపారం జరుగుతోంది.

**దానంలో పోటీ :** భారతీయ అమెరికన్లు ఏటా 300 బిలియన్ డాలర్ల (రూ.25.2 లక్షల కోట్లు) పన్ను కడుతున్నారు. 370 బిలియన్ డాలర్ల (రూ.31.08 లక్షల కోట్లు) నుంచి 460 బిలియన్ డాలర్లను (రూ.38.64 లక్షల కోట్లు) ఖర్చు చేస్తున్నారు. అమ్మకం పన్ను రూపంలో ఆ దేశ ఆర్థిక వ్యవస్థకు ఇది అతి పెద్ద చోదక శక్తి. 2023లో ప్రచురితమైన సైన్స్ జర్నల్స్ లోని 13 శాతం వ్యాసాల్లో భారతీయ అమెరికన్లు సహ రచయితలు. అక్కడి 50 టాప్ కాలేజీల్లో 35 చోట్ల భారతీయ అమెరికన్లే సారథులు. 25 ఏళ్లలో 34 మంది స్పెల్ బీ విజేతలుకాగా వీరిలో 28 మంది భారతీయ అమెరికన్లే. 2008 నుంచి అమెరికాలోని విశ్వవిద్యాలయాలకు భారతీయ అమెరికన్లు 3 బిలియన్ డాలర్లను (రూ.25,200 కోట్లు) విరాళమిచ్చారు. మనవాళ్లు ఏటా ఇచ్చే విరాళాలు 2 బిలియన్ డాలర్లు (రూ.16,88 కోట్లు) అంటే ఆశ్చర్యపోవాల్సిందే.

## విద్యాశాఖ మంత్రి కీలక వినతి

కోరారు. గ్రూప్-2 తరహాలోనే ఏపీపీఎస్సీ గ్రూప్-1కు 1:100 విధానాన్ని అమలు చేయాలని అభ్యర్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారని వైద్యమంత్రి సత్యకుమార్ యాదవ్ తన ట్వీట్ లో తెలిపారు. 2020-2023 మెయిన్ పరీక్షల నిర్వహణలో గత ప్రభుత్వంలో పారదర్శకత లేకపోవడం, సిలబస్ పేరుతో గందరగోళం, గ్రూప్ 2 మరియు గ్రూప్ 1 ప్రిలిమ్స్ మధ్య తక్కువ సమయం.. ప్రశ్నపత్రంలో అనువాద సమస్యలు తలెత్తాయని గుర్తుచేశారు. 2020-2023 మెయిన్ పరీక్షల నిర్వహణలో గత ప్రభుత్వంలో పారదర్శకత లేకపోవడం.. సిలబస్ పేరుతో గందరగోళం..గ్రూప్ 2 మరియు గ్రూప్ 1 ప్రిలిమ్స్ మధ్య తక్కువ సమయం.. ప్రశ్నపత్రంలో అనువాద గత నోటిఫికేషన్ మరియు గ్రూప్ 2 తో పోలిస్తే తక్కువ పోస్టులు ఉన్నందున గ్రూప్-1 ఫలితాలకు 1:50 విధానాన్ని అమలు చేయడం వల్ల తెలుగు మాధ్యమం విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరగడానికి ఆస్కారం ఉందని ఆయన తెలిపారు. దీన్ని పరిగణలోకి తీసుకుని గ్రూప్ 1 అభ్యర్థుల సమస్యకు సానుకూలమైన పరిష్కారాన్ని ఇచ్చే అంశాన్ని పరిశీలించగలరంటూ మంత్రి నారా లోకేష్ ను ట్యాగ్ చేస్తూ సత్యకుమార్ యాదవ్ ట్వీట్ చేశారు.

## నాకు ఫాంహౌజ్ లేదు

తదుపరి లక్ష్యం.. జొన్వాడలో ఉన్న ఫాంహౌజ్ అని ప్రచారం జరుగుతోంది. ఇది మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కు చెందినది అని ఆరోపిస్తుంటారు. మూడేళ్ల కిందట పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి ఈ ఫాంహౌస్ వద్దకు వెళ్లి డ్రోన్ ఎగురవేశారు. దీనిపై అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డిని అరెస్టు చేసి జైల్లో పెట్టింది. ఇంతకూ జొన్వాడ ఫాంహౌస్ జీవో 111 పరిధిలో ఉందని.. జంట జలాశయాలైన గండిపేట, హిమాయత్ సాగర్ పరిరక్షణకు ఉద్దేశించినదే ఈ జీవో. దీని ప్రకారం జంట జలాశయాల ఫుల్ ట్యాంక్ లెవల్ పరిధిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదు. ఇలా చేపట్టిన వాటినే ఇప్పుడు హైడ్రా కూల్చివేస్తోంది. ఆ జాబితాలో జొన్వాడ ఫాంహౌస్ కూడా ఉందని చెబుతున్నారు. ఇది కేటీఆర్ దేనని కూడా అంటున్నారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ స్పందించారు.

**నాకేం ఇబ్బంది లేదు :** అక్రమ నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలకు దిగితే తనకేమీ ఇబ్బంది లేదని కేటీఆర్ పేర్కొన్నారు. తనకసలు ఫాంహౌజ్ లేదని స్పష్టం చేశారు. తప్పు ఎవరు చేసినా అది కాంగ్రెస్ వారయినా, బీఆర్ఎస్ వారయినా చర్యలు తీసుకోవాల్సిందేనని అన్నారు. అయితే, జొన్వాడ ఫాం హౌస్ గురించి మాటాడుతూ.. అది తన ఫ్రెండ్ దని, తాను లీజుకు తీసుకున్నాని చెప్పారు. అందులో తప్పు ఉండి కూల్చివేస్తే అభ్యంతరం లేదని చెప్పారు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ లో ఉంటే తానే కూల్చివేయిస్తానని కూడా వ్యాఖ్యానించారు. మంచి జరుగుతుంటే ఆహ్వానించాలని సూచించారు.

**మరి మంత్రి పొంగులేటి మాటేమిటి :** తనకు ఎలాంటి ఫాంహౌజ్ లేదన్న కేటీఆర్.. పలువురు కాంగ్రెస్ మంత్రులు, కాంగ్రెస్ నాయలకు ఫాంహౌజ్ ల ప్రస్తావన తెచ్చారు. వాటిని చూపిస్తానని కూల్చివేస్తారా? అని ప్రశ్నించారు. మంత్రి పొంగులేటి, కాంగ్రెస్ నేతలు కేవీపీ రామచందర్ రావు, పట్నం మహేందర్ రెడ్డి, శాసన మండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డికి ఎఫ్‌టీఎల్ పరిధిలో ఫాంహౌస్ లు ఉన్నాయని తెలిపారు. పొంగులేటి ఫాంహౌజ్ జీవో111 పరిధిలో ఉందని ఆరోపించారు. దానితోనే కూల్చివేతలు మొదలుపెట్టండి అని డిమాండ్ చేశారు.

## వైసీపీ సాగుతుందా ?

ప్రకారం విశాఖ సహా ఉత్తరాంధ్ర అంతటా అభివృద్ధి సాగాలని ఆయన కోరారు. ఈ విషయంల పార్టీలకు అతీతంగా అంతా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. తాను ఎమ్మెల్సీగా ప్రమాణం మాత్రమే చేశామని సభలో మాట్లాడినపుడు అనేక విషయాలు ప్రస్తావిస్తామని అన్నారు. కొత్త ప్రభుత్వం అధికారం చేపట్టి 75 రోజులు మాత్రమే అయింది అని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వం ఎన్నో హామీలు ప్రజలకు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని వాటిని నెరవేర్చాలని తాము కోరుతున్నామని అన్నారు. ప్రజా సమస్యల విషయంలో తమ పార్టీ రాజీపడబోదని బొత్స అన్నారు. తాము ప్రజల కోసం పనిచేస్తామని ప్రచారం కోసం కాదని అన్నారు. అసెంబ్లీకి జగన్ కానీ వైసీపీ ఎమ్మెల్యేలు కానీ రావడం రాకపోవడం సమస్య కానే కాదని తాము ప్రజా సమస్యల విషయంలో ఎంతవరకూ చొరవ చూపిస్తున్నామన్నది మాత్రమే విషయం అని అన్నారు. వైసీపీ మాత్రం ప్రజా సమస్యల విషయంలో అసలు రాజీ పడదని ఆయన స్పష్టం చేశారు. ఇవన్నీ పక్కన పెడితే బొత్స చెప్పిన మూడు రాజధానుల విధానం మీదనే చర్చ సాగుతోంది. నిజానికి ఈసారి ఎన్నికల్లో ఈ అంశం కూడా ఒక రిఫరెండం గానే ఉందని అంటున్నారు. వైసీపీని ఓడించి టీడీపీ మూడు చోట్లా గెలిపించారు అంటే ప్రజలు మూడు రాజధానులకు వ్యతిరేకం అనే కదా అన్న చర్చ ఉంది. అదే సమయంలో అధికారంలోకి వచ్చిన టీడీపీ కూటమి ప్రభుత్వం అయితే అమరావతిని ఈ అయిదేళ్లలో ఒక రూపునకు తీసుకుని రావాలని చూస్తోంది. ఎందుకంటే మళ్లీ వైసీపీ వస్తే ఏపీకి రాజధాని ఉండదని కూడా టీడీపీ కూటమి పెద్దలు ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి కీలకమైన సందర్భంలో వైసీపీ ఎంతో ముఖ్యమైన రాజధాని విషయంలో తన నిర్ణయం ఏమిటో ఇప్పటికైనా స్పష్టంగా ప్రకటించాల్సి ఉందని అంటున్నారు. మూడు రాజధానులు ప్రస్తుతానికి అని బొత్స అస్పష్టమైన ప్రకటన చేశారు. మూడు రాజధానులే మా విధనం అంటే అదొక దారి. అలా కాకుండా అమరావతినే రాజధానిగా ఉంచుతూ మిగిలిన రెండు వెనకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలని కోరినా వైసీపీ రాజకీయ విధానం రాణిస్తుంది. ఏమీ కాకుండా మూడు రాజధానులు అని పట్టుకుని ముందుకు సాగినా లేక ఈ రోజుకు ఇదే విధానం రేపు ఏమిటో అని చెప్పకుండా వదిలేసినా అది వైసీపీకే ఇబ్బందిగా మారుతుంది అని అంటున్నారు. మొత్తం మీద చూసుకుంటే మూడు రాజధాని విధానం వైసీపీ మెడకు గుదిబండగా మారిందా అన్న సందేహాలు వస్తున్నాయి. ఎందుకంటే ఇన్నాళ్ళూ ఒక దారిలో నడచి ఇప్పుడు ఓపెన్ గా అమరావతికి జై కొట్టలేరు.

## ఉచితాలకు టీడీపీ కూటమి మంగళం ?

రైతుకూ ఏటా ఇరవై వేల రూపాయల ఆర్థిక సాయం అన్నారు. బంగారం లాంటి ఖరీఫ్ సీజన్ ప్రస్తుతం సాగుతోంది. ఏపీలో ఖరీఫ్ సీజన్ లోనే ఎక్కువ పంట పడుతుంది. రైతులకు కూడా పెట్టుబడి సాయం అవసరం అవుతుంది. కానీ రైతులకు ఆ ఆర్థిక సాయం అయితే ఇప్పటిదాకా అందలేదు అని అంటున్నారు. ఇక అన్నింటికన్నా ముఖ్య హామీ అన్నది ఒకటి ఉంది. యువతకు ఉపాధి లభించే వరకు నెలకు మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని టీడీపీ ఇచ్చిన అచ్చమైన ఆరవ హామీ. ఈ హామీ గురించి ఎవరూ అసలు మాట్లాడటం లేదు. ఇలా సూపర్ సిక్స్ హామీలు అన్నీ గాలిలోనే ఉన్నాయి. అయితే వీటిని ప్రభుత్వం ఎపుడు అమలు చేస్తుంది అన్నది పక్కన పెడితే డబ్బులు లేవు, ఖజానా ఖాళీ అని ప్రభుత్వ పెద్దలు ఒక వైపు చెబుతూ వస్తున్నారు. మరో వైపు చూస్తే ఆ పార్టీ నేతలు కూడా ఉచితాలు వద్దు అని మాట్లాడుతున్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా చోడవరానికి చెందిన సీనియర్ టీడీపీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు ఉచితాలు దండుగ అని బోల్డ్ గానే స్టేట్మెంట్ ఇచ్చేశారు. ప్రజలకు నేరుగా నగదు వారి ఖాతాలో వేస్తే ఇళ్లలో వంటలు మానేసి బిర్యానీలు తింటున్నారు అని హాట్ కామెంట్స్ చేశారు. ఉచితాల వల్ల ప్రభుత్వ ధనం వృధా తప్ప మరేమీ లేదని అన్నారు. అందువల్ల చంద్రబాబుకు తాను ఇదే విషయం చెప్పానని అన్నారు. ఉచితాల బదులుగా వారికి ఉపాధికి పనికి వచ్చే పరికరాలు ఉపకరణాలు ఇస్తే బాగుంటుంది అని ఆయన సూచన చేశారు. మొత్తం మీద చూస్తే రాజు గారు చేసిన ఈ వ్యాఖ్యలు మంట రేపుతున్నాయి. వైసీపీ అయితే దీనిని వైరల్ చేస్తోంది. ఉచితాలకు కూటమి మంగళం పాడడానికే ఇలా అనిపిస్తోంది అని అంటున్నారు. ఇక సాదా జనంలో చూసుకుంటే ఉచితాలకు అనుకూలంగా ఉన్న వారు అట్టడుగు వర్గీయులు ఉన్నారు. అయితే మధ్యతరగతి ఉన్నత వర్గాల వారు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. వారు అభివృద్ధి కోరుకుంటున్నారు. ఉచితాలు దండుగ అన్నది వారి భావన. అయితే ఉచితాలు దండుగ అవునా కాదా అన్నది ఇపుడు పెట్టాల్సిన డిబేట్ కాదని కూటమి ఎన్నికల ముందు సూపర్ సిక్స్ అని చెప్పి అధికారంలోకి వచ్చిందని వైసీపీ కంటే రెట్టింపు పథకాలు ఇస్తామని చెప్పడం వల్లనే జనాలు టర్న్ అయ్యారని అంటున్నారు. ప్రజల ఓట్లు తీసుకుని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఆ హామీలను నెరవేర్చాలి కదా అని అంటున్నారు. చంద్రబాబు వంటి అనుభవం కలిగిన నేతకు ఉచితాలు ఎంతటి భారమో తెలియదా అలాగే ఖజానాలో నిధులు లేవన్న సంగతి తెలియదా అని కూడా అంటున్నారు. చోడవరం ఎమ్మెల్యే రాజు ఇపుడు తాపీగా నగదు బదిలీ పథకం దండుగ అని అంటున్నారని ఎన్నికల ముందు ఎందుకు చెప్పలేదని వైసీపీ నేతలు నిలదీస్తున్నారు. ప్రజల మైండ్ సెట్ మెల్లగా డైవర్ట్ చేయడానికి టీడీపీ కూటమి ప్రభుత్వం చూస్తోందనడానికే టీడీపీ ఎమ్మెల్యే వ్యాఖ్యలు ఉన్నాయని అంటున్నారు.

## ట్విట్టర్ వార్

గత 5 సంవత్సరాల్లో రూ.3.6 కోట్లు అంటే... సంవత్సరానికి సగటున రూ.72 లక్షలు అంటే.. రోజువారీ వినియోగం 993 ఎగ్ పఫ్స్ కి సమానం.. మొత్తంగా చూస్తే 18 లక్షల ఎగ్ పఫ్స్... అంటూ ఓ ట్వీట్ నెట్టింట దర్శనమిచ్చింది. దీంతో... ఈ విషయం ఒక్కసారిగా వైరల్ గా మారింది. దీనిపై స్పందించిన వైసీపీ... వాస్తవాలను ధృవీకరించకుండా, విశ్వసనీయ మూలాలను ఉదహరించకుండా ఒక జర్నలిస్ట్ ఇలాంటి నిరాధారమైన పుకార్లకు పడిపోవడం నిజంగా నిరాశపరిచిందని.. సోషల్ మీడియా నుంచి యాదృచ్ఛిక సమాచారాన్ని తీసుకొని వాటిని వార్తలుగా మార్చడం జర్నలిజానికి అపచారమని.. నిజానికంటే సంచలనాలకే ప్రాధాన్యత ఇవ్వడం విచారకరమని తెలిపింది. దీనిపై స్పందించిన టీడీపీ... ఎగ్ పఫ్ పేరు చెప్పి వైసీపీని ఓ ఆటాడెసుకుంటుంది. ఇందులో భాగంగా... ప్రతి ఒక్క వాస్తవం ఇప్పుడు పెంకుల నుంచి బయటకు రావడం మొదలైంది.. ఇవి గత ప్రభుత్వ దుశ్చర్యలు వెలువడటానికి ప్రారంభం మాత్రమే.. అప్పుడే బయపడకండి వైసీపీ అని చెబుతూ... వై.ఎస్.ఆర్.సీ.పీ.లో వై అంటే వోక్ (పచ్చ సొన) అవ్వొచ్చు! అంటూ తగులుకుంది! దీంతో... ఇకపై వైసీపీని ఈ ఎగ్ పఫ్ పేరు చెప్పి, ఆ పచ్చ సొన పేరు చెప్పి టీడీపీ సోషల్ మీడియా ఓ ఆటాడుకునే అవకాశాలున్నాయని అంటున్నారు. ఈ రేంజ్ లో టీడీపీ నుంచి ట్రోలింగ్ స్టార్ట్ అయ్యేసరికి వైసీపీ స్పందించింది. సూపర్ సిక్స్ పథకాల అమలుపై నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే ఈ 'గుడ్డు' పన్నాగాలు, నిరాధారమైన ఆరోపణలు, అసత్య ప్రచారాలు అంటూ కామెంట్ చేసింది. ఇదే సమయంలో.. ఈ 'పచ్చ సొన' తో నిండిన పరధ్యానంలో సమయాన్ని వృథాచేయడం మాని.. మీరు అధికారంలోకి రావడం కోసం చేసిన వాగ్దానాలను అమలు చేసే పనిపై దృష్టి పెట్టడానికి ప్రయత్నించండి అని పేర్కొంది. దీంతో... ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో టీడీపీ - వైసీపీ మధ్య "పచ్చ సొన" పంచాయతీ నడుస్తోందంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

# ఎడిటర్ వాయిస్

## సరైన ప్రతిఘటన


లేటరల్ ఎంట్రీ పేరుతో రిజర్వేషన్లకు అన్యాయం జరుగుతుండటంతో ఇండియా వేదికలోని ప్రతిపక్ష పార్టీలతోపాటు అందులో లేని పార్టీలు— చివరికి అధికార ఎన్‌డిఎ కూటమిలోని లోక్ జనశక్తి (ఎల్‌జెపి) తదితర పార్టీలు ఈ విధానం ఆమోదయోగ్యం కాదని అన్ని వైపుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో దిక్కుతోచక తోకముడిచింది. నియామకాల్లో రిజర్వేషన్లకు సంబంధించిన నిబంధనలు లేవని, వాటిని సమీక్షించి, సంస్కరించాల్సిన అవసరమున్నందు వల్లే ప్రస్తుత ప్రకటనను రద్దు చేస్తున్నామని చెప్పడం ఆత్మవంచన తప్ప మరొకటి కాదు. దీనిపై మోడీ -2 ప్రభుత్వ హయాంలోనే విమర్శలు వచ్చినా లెక్కచేయలేదు. లోక్‌సభలో సొంత మెజార్టీ వుండడంతో విమర్శలను, అభ్యంతరాలను బేఖాతరు చేసింది. ఇప్పుడా పరిస్థితి లేదు. అదీగాక, త్వరలో జమ్ముకాశ్మీర్, హర్యానా, ఆ తరువాత మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నందున కాషాయదళం వెనకడుగు వేయక తప్పలేదు. పరిపాలనా వ్యవస్థలో వినాశకరమైన ఈ లేటరల్ ఎంట్రీ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలి. అంతవరకు ప్రతిపక్షాలు, ప్రజలు ఉద్యమాన్ని కొనసాగించాలి.

యుపిఎస్‌సి పరీక్ష ద్వారా ఐఎఎస్‌లను నియమిస్తారు. అలాకాకుండా సంబంధిత విభాగాల్లో నైపుణ్యం, అనుభవం ఆధారంగా బయటి వ్యక్తులతో ఆ పోస్టులను భర్తీ చేయడాన్ని లేటరల్ ఎంట్రీ అనేది సర్కారు నిర్వచనం. 24 కేంద్ర మంత్రిత్వ శాఖలలోని జాయింట్ సెక్రటరీ, డైరెక్టర్, డిప్యూటీ సెక్రటరీ వంటి 45 పోస్టులను లేటరల్ ఎంట్రీ ద్వారా భర్తీ చేసే ప్రక్రియ మూడు రోజుల క్రితం ప్రారంభించింది. కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ ప్రభుత్వ హయాంలో రెండో పరిపాలనా సంస్కరణల సంఘం (ఎఆర్‌సి), ఆరోవేతన సంఘం (2013) చేసిన సిఫార్సులకు అనుగుణంగా లేటరల్ ఎంట్రీ విధానం ప్రకారం పోస్టులు భర్తీ చేయాలని నిర్ణయించినట్లు మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం చెప్పడం సమస్యను పక్కదారిపట్టించే యత్నమే. సామాన్యులను రాబందుల్లా పీక్కుతినే నయా ఉదారవాద విధానాలను నాడు కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ సర్కారు భుజాన మోసినా— నేడు ఎన్‌డిఎ నెత్తిన పెట్టుకున్నా అది దారుణమే! మోడీ నేతృత్వంలోని సర్కారు— లేటరల్ నియామకాల విషయంలో ఆత్రం ఎందుకు ప్రదర్శించింది? స్వామి కార్యం, స్వకార్యం పూర్తవుతుందన్నట్టుగా— తనను అందలమెక్కించేందుకు వేల కోట్లు ఖర్చుపెట్టే అదానీ, అంబానీలాంటి కార్పొరేట్ల మనుషులను, సమాజాన్ని మత, కుల ప్రాతిపదికన నిలువునా చీల్చే కరడుగట్టిన సంఘపరివార్ వాదులను కేంద్ర ప్రభుత్వ కీలక విభాగాల్లోని ఉన్నతస్థాయి పోస్టుల్లో నియమించేందుకే ఈ తొందర. ఆది నుంచీ రిజర్వేషన్లపై మండిపాటే ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి విధానం కదా? నాడు మండల్ కమిషన్ సిఫార్సులను వ్యతిరేకిస్తూ— 'మండల్.. కమండల్' అంటూ దేశవ్యాప్తంగా వీరంగం వేసిన చరిత్రా వారిదే! రిజర్వేషన్లిచ్చే ప్రభుత్వరంగాన్నే చాపచుట్టి కార్పొరేట్లకు కట్టబెడుతున్న, దేశవ్యాప్త కులగణనకు మోకాలొడ్డుతున్న వర్తమానమూ వారిదే! ఇప్పటికే గవర్నర్లుసహా రాజ్యాంగంలోని పలు కీలక సంస్థల్లోకి కరడుగట్టిన ఆర్‌ఎస్‌ఎస్ వాదులను చొప్పించిన మోడీ ప్రభుత్వం— సొంతంగా మెజారిటీ లేకపోయినా అవే పద్ధతులను కొనసాగించడం, మనుస్మృతి సామాజిక ఆదేశాన్ని అమలు చేయడమే. అన్ని రాజ్యాంగ వ్యవస్థల్లోకి పరివార్ మనుషులను చొప్పించేందుకు 2014లో అధికారానికి వచ్చినప్పటి నుండీ మోడీ సర్కారు తెగబడుతోంది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

## తెలివైన పాలవాడు



ఒక ఊరిలో ఒక పాలవాడు నివసిస్తూ ఉండేవాడు. రోజూ ఊరిలోని వారందరికీ పాలు పోస్తూ గడిపేవాడు. అదే ఊరిలో ఒక మోసగాడు కూడా వున్నాడు. అతనికి అందరినీ మోసం చేయడం సరదా. ఒకరోజు పాలవాడు పాల డబ్బుల కోసం ఆ మోసగాడి దగ్గరకు వచ్చాడు. అయితే ఆ మోసగాడు చాలా తెలివిగా పాలవాడు ఎవరో తెలియనట్టు నటించి, డబ్బులు ఇవ్వలేదు. ఆ మోసగాడికి ఎలాగైనా బుద్ధి చెప్పాలని పాలవాడు అనుకున్నాడు. మరుసటి రోజు ఆ పాలవాడు ఆ మోసకారి ఇంటికి వెళ్లి, పాలు కావాలా అని అడిగాడు. ఈరోజు నా పుట్టినరోజు సందర్భముగా అందరికీ ఉచితంగా నా పాలతో చేసిన పరమాన్నం పంచుతున్నాను అని చెప్పాడు. దానికి ఆ మోసకారి ఆ పరమాన్నం తీసుకొని తిన్నాడు. కొద్దిసేపటికి మోసకారి నోటి నుండి నురగ రావడం మొదలైంది. దీనితో భయపడిన మోసకారి పాలవాడి వంక చూసి కోపముతో అడిగాడు. దానికి పాలవాడు 'అయ్యా మీరు నా డబ్బులు ఇవ్వకుండా నన్ను మోసం చేసారు. అందుకే నేను ఇలా చేయాల్సి వచ్చింది. దీనికి విరుగుడు నా దగ్గర ఉంది. కానీ మీరు ఇప్పటివరకు మోసం చేసిన వారందరికీ డబ్బు తిరిగి ఇచ్చేయాలి!' అని చెప్పాడు.. దానికి ఒప్పుకొని తన దగ్గర వున్న డబ్బును ఊరిలో తను మోసం చేసిన వారందరికీ పంచేశాడు. మోసకారి నేను డబ్బు ఇచ్చేశాను నాకు విరుగుడు ఇవ్వమని అడుగుతాడు. దానికి పాలవాడు నవ్వుకొని, అయ్యా ఒక్కసారిగా పెద్దగా వాంతి చేసుకోండి అదే దానికి విరుగుడు అన్నాడు. మోసకారి అయోమయంగా చూస్తూ పాలవాడి తెలివితేటలు అర్థం చేసుకొని, బుద్ధి తెచ్చుకున్నాడు. ఇంతకీ పాలవాడు మోసకారికి తినడానికి ఏమి ఇవ్వడం వల్ల అలా అయ్యి ఉంటుంది. కనీసం మీకు అయినా తెలుసా?

# నియంత్రణ లేని వాణిజ్యంతో చిక్కులు

**స్వేచ్ఛా వాణిజ్యాన్ని సమర్ధించే ప్రతీ వాదనా సే సూత్రం చెల్లుబాటు అవుతుందనే ప్రాతిపదిక మీద నడుస్తుంది. అన్ని ఆర్థిక వ్యవస్థలూ పూర్తి స్థాయిలో ఉపాధి కల్పిస్తాయనే వాదన ప్రాతిపదికగా స్వేచ్ఛా వాణిజ్య సమర్ధకులు వ్యవహరిస్తారు. ప్రతీ దేశంలోనూ లభించే వనరులను పూర్తి స్థాయిలో వినియోగించడం ద్వారా మొత్తం ప్రపంచ ఉత్పత్తిని స్వేచ్ఛా వాణిజ్యం పెంపొందిస్తుంది అని వారంటారు (ప్రతీ దేశమూ తనకు ఏ యే రంగాల్లో ప్రావీణ్యత ఉందో ఆ రంగాల్లో ప్రత్యేకించి కేంద్రీకరించి ఉత్పత్తి చేస్తుందన్నది వారి వాదన). అందుచేత స్వేచ్ఛా వాణిజ్యం వలన అన్ని దేశాలూ లాభపడతాయని వారంటారు.**

ఈ వాదనలకు మూలం సే సూత్రం. ఆ సూత్రమే అసలు చెల్లదు కనుక వీరి వాదనలు సైతం చెల్లవు. పెట్టుబడిదారీ దేశాలు సాధారణంగా పూర్తి స్థాయిలో తమ వనరులను అన్నింటినీ ఉత్పత్తి కోసం వినియోగించలేవు. ఎందుకంటే వాటిలో ప్రతీ దేశంలోనూ దేశీయ డిమాండ్ ఎప్పుడూ ఉత్పత్తి కన్నా తక్కువగానే ఉంటుంది. అందుచేత ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మొత్తం మీద కూడా ఉత్పత్తి జరిగిన మేరకు సరిపడా డిమాండ్ ఉండదు. మొత్తం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ డిమాండ్‌కు కొరత ఉన్న వ్యవస్థగానే ఉంటుంది. అందుచేత స్వేచ్ఛా వాణిజ్యం ద్వారా ఒక దేశం తన ఉత్పత్తిని, ఉపాధి అవకాశాలను పెంచుకోవడం గనుక జరిగితే మరేదో దేశంలో ఉత్పత్తి, ఉపాధి అవకాశాలు తగ్గిపోక తప్పదు. అంటే, స్వేచ్ఛా వాణిజ్యం వలన దేశాల మధ్య పీకలు తెగిపోయేంత తీవ్రమైన పోటీ నెలకొంటుంది. తక్కిన దేశాలకన్నా ముందే తన సరుకుల్ని అమ్మేసుకోవాలని ప్రతీ దేశమూ తాపత్రయ పడుతుంది. అందుచేత నయా ఉదారవాదం అనుసరించే వృద్ధి వ్యూహం మౌలికంగానే అనైతికమైనది, అంగీకరించకూడనిది. ఈ వ్యూహం మూడో ప్రపంచ దేశాలు ఒకదానితో ఇంకొకటి పోటీ పడేట్టు చేస్తుంది. ఇది పూర్తిగా బూర్జువా వ్యూహం. పెట్టుబడిదారుడు కార్మికులు ఒకరితో మరొకరు పోటీ పడేట్టు చేస్తాడు (ఆ కార్మికులు సంఘాలుగా ఏర్పడి బూర్జువా వర్గాన్ని ఎదిరించేదాకా ఈ పోటీ సాగుతూనే వుంటుంది. ఆ తర్వాత కూడా కార్మికులకు, నిరుద్యోగులకు మధ్య పోటీ తప్పదు). అదే మాదిరిగా నయా ఉదారవాదం మూడో ప్రపంచ దేశాలు ఒకదానితో మరొకటి పోటీ పడేట్టు చేస్తాయి. వలస పాలనకు వ్యతిరేకంగా ఏ దేశానికి ఆ దేశం పోరాడుతున్నప్పుడు వాటి మధ్య ఒక విధమైన ఐక్యత, సౌహార్ద్రత పెంపొందాయి. నేటికీ ఆ ఐక్యత, సౌహార్ద్రత ఎంతో అవసరం. అది



ఉంటేనే అవి సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా నిలదొక్కుకోగలవు. వాస్తవానికి మానవ సమాజం పురోగమించాలంటే కావల సినది పరస్పర సహకారమే తప్ప పరస్పర పోటీ కానే కాదు. కాని నయా ఉదారవాదం ఇందుకు పూర్తి వ్యతిరేక దిశలో నడవాలని ఒత్తిడి చేస్తుంది. ఇది నైతికంగా అభ్యంతరకరం. ఈ విధంగా అభ్యంతరం చెప్పడానికి మరొక కారణం కూడా ఉంది. నయా ఉదారవాద విధానాల అనుభవం బట్టి చూస్తే స్వేచ్ఛా వాణిజ్యం పేరుతో అన్ని రకాల నియంత్రణలనూ తొలగించడంతో బాటు పెట్టుబడుల రాక పోకల మీద ఆంక్షలనూ తొలగించడం జరుగుతోంది. అలా చేయకపోతే లావాదేవీల చెల్లింపులో లోటును భర్తీ చేయడం చాలా దేశాలకు అసాధ్యం అయిపోతుంది. ఐతే ఈ విధంగా ఆంక్షలను తొలగించడం వలన ప్రపంచ పెట్టుబడుల ప్రవాహ తాకిడికి ప్రతీ దేశమూ గురౌతుంది. దాని వలన అక్కడి ప్రభుత్వం బలహీనపడుతుంది. తన దేశంలో ఉత్పత్తిని పెంచడానికి గాని, ఉపాధి అవకాశాలను పెంచుకోడానికి గాని జోక్యం చేసుకోలేని స్థితిలో పడిపోతుంది. తమ అదుపులో లేని అదృశ్య శక్తుల మీద ప్రజల జీవన ప్రమాణాలు ఆధారపడే పరిస్థితి ఏర్పడుతుంది. ఆ అదృశ్య శక్తులే ప్రపంచ స్థూల డిమాండ్‌ను నిర్ధారిస్తాయి. స్వతంత్రం వచ్చాక తమ ఆర్థిక భవిష్యత్తును తామే నిర్ణయించుకో గలుగుతామని విశ్వసించిన ప్రజలు వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడారు. ఎన్నికల ద్వారా ప్రజాస్వామ్య యుతంగా తమ ఆకాంక్షలను, కోర్కెలను ప్రతిబింబించే ప్రభుత్వాలు ఏర్పడతాయని, అవి తమ కోర్కెలను నెరవేరుస్తాయని వారు భావించారు. కాని నయా ఉదారవాద దశలో దేశ ఆర్థిక వ్యవస్థను ప్రభుత్వాలు కాకుండా, పోటీ ప్రపంచపు స్వత:సిద్ధ నియమాలు నిర్ధారించడం మొదలౌ తుంది. ప్రజలు ఒక మేరకు తమ దేశ రాజకీయాలను నిర్ణయించగలుగుతారు. కాని ఆ రాజకీయాలతో దేశ ఆర్థిక వ్యవస్థను నియంత్రించలేని, ప్రభావితం చేయలేని పరిస్థితి వస్తుంది. అంటే వలస పాలన కాలం నాటి నిర్బంధ పరిస్థితి మళ్ళీ ఏర్పడుతుందన్నమాట.

# భారత్ బంద్ నేపథ్యంలో పోలీస్ బందోబస్తు

**భారత్ బంద్ నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు: జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్**





**ఒంగోలు, విశ్వంవాయిస్ :** ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుకు నిరసనగా భారత్ బంద్ కు పిలుపునివ్వగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు ఎక్కడ ఏ విధమైన అవాంఛ నీయమైన సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేశారు. పోలీస్ బందోబస్తు విధులను నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా తగు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రజల సాధారణ జన జీవనం రాకపోకలకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు పోలీసులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా వ్యాప్తంగా తెల్లవారుజాము నుండి పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రధాన రహదారులపై, ముఖ్య కూడళ్లలో, బస్టాండ్లు, రైల్వే స్టేషన్ లలో, ముఖ్య ప్రభుత్వ కార్యాలయాల వద్ద పికెట్లు, పెట్రోలింగ్ చేస్తూ, ప్రజలు రోజువారీ నిమగ్నమయ్యే పనులకు ఎలాంటి ఆటంకాలు కల్గకుండా పోలీసులు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవటం జరిగింది.

# మానవసేవకు మించిన సేవ మరొకటి లేదు





**ఒంగోలు, విశ్వంవాయిస్ :** సమాజంలో మానవాళికి సేవ చేయటం కంటే మించిన మరో సేవ లేదని ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు అన్నారు. మానవాళికి మహెూపకారం చేయాలనే తలంపుతో షేక్ సర్దార్ బాషా షహనాజ్ దంపతులు ప్రారంభించిన సూర్య శ్రీ దివ్యంగుల చారిటబుల్ ట్రస్ట్ ఒంగోలు వారు దివ్యాంగులకు మూడు పూటలు అన్నం పెట్టి వసతి వసంతి కల్పించి వారి బాగోగులు చూస్తూ నిస్సాయిలైన పేదలకు దాతల సహకారంతో జిల్లాలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. కందులురు గ్రామానికి చెందిన కొమ్ము అన్నమ్మ కు ఐదుగురు ఆడపిల్లల భర్త ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించాడు సొంత ఇల్లు లేదు గవర్నమెంట్ స్థలములో పూరి పాక లో ఉంటుంది కూలి పని చేసుకుంటూ పిల్లల్ని చదివించుకుంటూ జీవనం కొనసాగిస్తుంది సరైన వాష్ రూమ్ (మరుగుదొడ్డి) లేక ఆర్థిక ఇబ్బందులు పడుతూ సోషల్ మీడియాలో చేసిన సేవలు గురించి చూసిన వారు చెప్పగా సూర్య శ్రీ ట్రస్ట్ సెక్రెటరీ సర్దార్ భాషను సంప్రదించగా మానవత్వంతో దాతల సహకారంతో మరుగుదొడ్డి నిర్మాణానికి కుటుంబ పోషణకు 30 వేల రూపాయలు ఆర్థిక సాయం ఈరోజు ట్రస్టు కార్యాలు నందు అందజేశారు . ఈ సందర్భంగా ట్రస్ట్ సెక్రెటరీ సర్దార్ మాట్లాడుతూ ఎందరో బాగా చదువుతున్న పేద విద్యార్థులకు దివ్యాంగులకు ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ పోషణకు జీవనోపాధికి సహకారం అందిస్తున్నామని ఈ అన్నమ్మ కుటుంబానికి వారి పిల్లల ఉన్నత చదువులకు ట్రస్టు అండగా ఉంటుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో జనసేన శ్రీనివాస్ రావు ట్రస్టులోని దివ్యాంగులు పాల్గొన్నారు.

# అవినీతి ప్రసాదం... దందాల రాజసం

**వెలుగొండ ప్రాజెక్ట్ భూసేకరణలో అంత మాయ ప్రపంచం ...! నకిలీ రెవిన్యూ రికార్డులసృష్టికర్త...? పూర్వపు గ్రామ రెవిన్యూ అధికారి బండి వెంకటేశ్వర్లు కీలక పాత్ర**

ఒంగోల్ / విశ్వం వాయిస్ / వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభం నుంచి దళారులకు ఓ పండుగ వాతావరణం కనబడింది . పెద్దారవీడు మండలం , కలనూతల గ్రామ రెవెన్యూ పరిధిలో గుండంచర్ల , చింతల ముడిపి గ్రామాలలో రైతుల పేర్లతో సర్వే నెం.114 లో 90 ఎకరాలు ,603 సర్వే నెం.153 ఎకరాలు ప్రభుత్వ భూములను సాగు చేస్తున్నట్లు రైతులు ఒక్కొక్కరు ఐదు ఎకరాలు చొప్పున సాగు చేస్తున్నట్లు అడంగులు , పసిలీలు నందు నమోదు చేసి వెలిగొండ ప్రాజెక్టు కింద భూ సేకరణ ద్వారాప్రభుత్వం నుంచి వచ్చే నష్టపరిహారం కొరకు పూర్వపు గ్రామ రెవెన్యూ అధికారి బండి వెంకటేశ్వర్లు కీలక పాత్ర ఊహించినట్లు విశ్వసనీయ సమాచారం . అతను అవినీతి మూడు పూలు ఆరుకాయలుగా విరుజల్లుతున్నది . కాసులు కురిపిస్తే గ్రామ రెవెన్యూ రికార్డుల్లో ఎవరి పేర్లు అయినా నమోదు చేయడానికి సిద్ధంగా ఉంటాడు . పెద్దారవీడు మండలం కలనూతల గ్రామం రెవిన్యూ పరిధిలో సుమారుగా 550 ఎకరాల ప్రభుత్వ భూమి మిగులు భూమిగా ఉన్నది . పెద్దారవీడు మండలం ఓ మండల నాయకులుతో చేతులు కలిపి నకిలీ రెవెన్యూ రికార్డులు సృష్టించి ఒక్కొక్క రైతుకు ఎకరానికి రెండులక్షలు చొప్పున మంజూరు కొరకు సిఫార్సు చేసినాడు . మండల రెవెన్యూతహసిల్దార్ సంతకాలు కూడా ఆ గ్రామంలో భాస్కర్ అనే వ్యక్తితో కలిసి ఫోర్జరీ చేసినారు. ప్రస్తుతం బండి వెంకటేశ్వర్లు గ్రామ రెవెన్యూ అధికారి కంభం మండలం, తురిమెళ్ళ వీఆర్వోగా పనిచేస్తున్నాడు. ఆ అధికారి అక్రమ సంపాదనను మారుగా 40 లక్షల రూపాయలు సంపాదించినట్లు వెలుగొండ ప్రాజెక్టు ముంపు గ్రామ నిర్వాసి తులు ఆరోపణలు చేస్తున్నారు. కొంతమంది రైతులకు తెలియకుం డానే మండల నాయకుడితో కుమ్మక్కై రైతులు ప్రభుత్వ భూములు సాగు చేసు కుంటున్నట్లు జాబితాను సిద్ధంచేసి రైతు లకు తెలియకుండానే నష్టపరిహారం నిధులు స్వాహా చేయ డంలో ప్రధాన పాత్ర పోషించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పత్రికలు ప్రచురిస్తే ఏమవుతుంది. వెలుగొండ ప్రాజెక్టు ముంపు గ్రామ నిర్వాసితులకు నిజమైన లబ్ధిదారులకు ఇప్పటికీ పునరా వాసం, భూ సేకరణ నిధులు ఇప్పటికీ అందని ద్రాక్ష గానే ఉంది. అనర్హులు మాత్రం దర్జాగా నిధులు కజ్జాచేసి రియల్ ఎస్టేట్ వ్యాపారంలో మునిగి తేలుతున్నారు. అక్షరాస్యత లేని కొంత మంది రైతులను అప్పటి గ్రామ రెవెన్యూ అధికారి



మభ్యపెట్టి మీకు ప్రభుత్వం నుంచి ముంపు గ్రామం క్రింద , భూ సేకరణ ద్వారా నష్ట పరిహారం అందజేస్తారు . మేము చెప్పిన చోట దస్త్రాల మీద సంతకాలు పెట్టండి అని పెట్టించుకుని వారికి తెలియకుండానే నిధులు సుమారుగా 10 కోట్లు స్వాహా చేశారని ఫిర్యాదులు చేసినారు. అయినప్పటికీ ఎలాంటి చర్యలు కూడాచేపట్టలేదు. పూర్వపు వీఆర్వో ఎంతమందికి భూసేకరణ కింద భూములు కోల్పోయారు, నష్టపరిహారం ఎంతమంది పొందుటకు అర్హులని తయారుచేసిన జాబితాను పరిశీలించినట్లయితే ఎన్నో అక్రమాలు వెలుగులోకి వస్తాయి. మండల రెవెన్యూ తహసిల్దార్ సంతకాలు కూడా ఫోర్జరీ చేశాడని ఆరోపణలు ఉన్నాయి. అవినీతికి పురుడుపోస్తూ పెంచి పోషిస్తున్న గ్రామ రెవెన్యూ అధికారిపై విచారణ చేపట్టకుండా మౌనం వహించడం ఏమిటని ముంపు గ్రామ ప్రజలు అంటున్నారు .కలనుతల గ్రామ రెవెన్యూ అధికారిగా2012 నుండి 2015 వరకు విధులు నిర్వర్తించిన సమయంలో పెద్దారవీడు మండలం రాజకీయ నాయకుడి కనుసైగలులో నడుస్తూ ప్రభుత్వ భూములు రైతులు సాగు చేస్తున్నట్లు నకిలీ రికార్డులు సృష్టించిన ఘనత కూడా వీఆర్వో బండి వెంకటేశ్వర్లకే దక్కినది .అక్రమార్కులను వదిలేశారు...! మండలంలో వైసీపీ నేతలు రెచ్చిపోయారు. భారీస్థాయిలో వెలుగొండ ప్రాజెక్టు భూసేకరణలో అక్రమాలకు పాల్పడ్డారు. వాటిపై పత్రికల్లోనూ కథనాలు వెలువడ్డాయి. వీటిపై ఆ పార్టీలోని కొందరు నేతలే డివిజన్, జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేశారు. అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. భూ సేకరణ వెలుగొండ ప్రాజెక్టు అక్రమాలపై విచారణ 'ఎక్కడ వేసిన గొంగడి' అక్కడే అన్న చందంగా ఉంది. దీంతో అక్రమార్కులే ప్రభుత్వ భూములపై పెత్తనం చలాయిస్తున్నారు. కొన్ని భూములను నకిలీ రికార్డులతో విక్రయించారు కూడా. ఇంత జరుగు తున్నా రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అక్రమార్కులను వదిలేశారు...! ఆయా భూములపై పెత్తనం చేస్తున్నారు. అంతేగాక కొంతభాగం అమ్మకాలు చేయాలని చూస్తున్నారు. అధికారులు అప్పట్లో హడావుడి చేయడం మినహా తర్వాత ఆ భూముల గురించి పట్టించుకోకపోవడమే అందుకు కారణం. రాజకీయ నాయకులు కావడంతోనే రెవెన్యూ అధికారులు మిన్నకున్నారన్న ఆరోపణలు వచ్చాయి. కొనసాగుతున్న ప్రభుత్వ భూముల ఆక్రమణ గతంలో చేసిన వెలుగొండ ప్రాజెక్టు భూసేకరణ ఆక్రమణలపై అధికారులు విచారణ పేరుతో జాప్యం చేస్తున్నారు. దీంతో సదరు నేత కుటుంబసభ్యులు, తన ఇంట్లో సేవకుల పేర్లతో భూములను ఆక్రమించి రెవెన్యూ రికార్డులను సైతం అప్పటి అధికారుల సహాయంతో మార్చేశాడు. వాటిపై ఆర్డీవో నిర్వహించిన ప్రత్యేక స్పందనలో ఫిర్యాదులు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదు. దీంతో ఆయన భూఅక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయి. భూఅక్రమాలపై అందిన ఫిర్యాదులపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక అధికారులు విచారణ చేపట్టారు. కానీ నేటికీ విచారణ పూర్తికాలేదు. ప్రస్తుతం తహసీల్దార్, సబ్ కలెక్టర్‌ల స్థాయిలు దాటి జాయింట్ కలెక్టర్ వద్ద విచారణ నివేదిక ఉన్నట్లు రెవెన్యూ అధికారులు చెప్పి చేతులు దులుపుకొంటున్నారు. అసైన్‌మెంట్ భూములకు సంబంధించి తీసుకువచ్చిన సవరణ చట్టాలలోని లొసుగులను అడ్డం పెట్టుకొని ఆ ప్రభుత్వ భూమిని కైవసం చేసుకోవడానికి సదరు ఆక్రమణదారులు కుట్ర పన్నుతున్నారు. దీనికి రెవెన్యూ అధికారులే సాంకేతిక సలహాలిస్తుండటం శోచనీయం.

# ఎస్సీ వర్గీకరణ అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలి

**అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలి... సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకించడం బాధాకరం**

**మాల లీడర్లకు మాలల మద్దతు లేదు.. ఎస్సీ వర్గీకరణ ఉభయ రాష్ట్రాలకు సంబంధించిన సమస్య మాత్రమే కాదు దేశవ్యాప్త సమస్య**

**మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుమర్తి చిన్న మాదిగ ఘాటు విమర్శ**





**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలు అందరికీ సమానంగా అందాలని మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుమర్తి చిన్న మాదిగ పేర్కొన్నారు. బుధవారం రాజమండ్రి రూరల్ బొమ్మూరు లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈరోజు రాజమండ్రిలో ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఎస్సీల్లో ఉండదే అన్ని కులాలకు జనాభా దామాస ప్రకారం రిజర్వేషన్లు సమానంగా పంచలని రాష్ట్రాలు వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు అనుకూలంగా ఇచ్చినందున దానికి సహకరించిన మోదీ చంద్రబాబుకు పాలాభిషేకం చేసేందుకు వెళ్తుంటే ఇంటి వద్ద హౌస్ అరెస్టు చేసినందున ఇంటి వద్దనుండే లో సుప్రీంకోర్టు జస్టిస్ చంద్ర చూడ్ అధ్యక్షతన ఏడుగురు సభ్యుల ధర్మాసనం ఇచ్చిన తీర్పు బహిరంగంగా వ్యతిరేకించడం బాధా కరమని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంలో అందించిన రిజర్వేషన్ ఫలాలు అందరికీ సమానంగా అందాలని అన్నారు. స్వాతంత్ర వచ్చి 75 సంవత్సరాలు దాటినప్పటికీ మాదిగలకు రిజర్వేషన్ ఫలాలు అందలేదని తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాలో మూడు అసెంబ్లీ స్థానాలు, ఒక పార్లమెంట్ స్థానం ఉంటే ఇప్పటివరకు మాలేలే పోటీ చేశారని మాదిగలకు అవకాశం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ రాజ్యాంగం పై నమ్మకం ఉన్నవారు సుప్రీంకోర్టు లో కేసు వేసి సాధించుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా బంద్ నిర్వహించడం హర్షనీయం కాదని అభిప్రాయపడ్డారు. మాలల్లో కొంతమంది సుప్రీంకోర్టు తీర్పును వర్గీకరణను గౌరవిస్తున్నారని తెలిపారు. మాలలకు నిజంగానే అన్యాయం జరుగుతే శాంతి యుతంగా పోరాటం ద్వారా హక్కులను సాధించుకోవాలని సూచించారు. భారత్ బంద్ పేరుతో వర్గీకరణ పై మాట్లాడ కుండా కలకత్తాలో మహిళా డాక్టర్ పై జరిగిన హత్య అత్యాచారంపై మాట్లాడు తున్నారని కొన్నిచోట్ల బలవంతంగా స్కూళ్లు కాలేజీలు మూగించారని సమాజం మద్దతు కూడా వీరికి లేదని వివరించారు. మాల మాదిగలు ఇక నుంచి కలిసి ఉండి రాజ్యాధికారం సాధించే వైపు వెళ్తామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ తెలుగు రాష్ట్రాల్లో సమస్య మాత్రమే కాదని ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కూడా వర్గీకరణను గతంలో అన్ని పార్టీలు మేనిఫెస్టోలో పెట్టారని తెలిపారు. 1975లో పంజాబ్ ప్రభుత్వం, 1994 హర్యానాలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమల్లో ఉంచిందని అన్నారు. ఇవి చెన్నయ్య అనే లాయరు ఆంధ్రప్రదేశ్లో 2000 వర్గీకరణ చేసిన తర్వాత సుప్రీంకోర్టుకు వెళ్ళాడని 2004లో సుప్రీంకోర్టు కొట్టేసిందని సుప్రీం కోర్టు అడ్డుపెట్టుకుని పంజాబ్ హర్యానాలోను కూడా వర్గీకరణ ఆగిపోయిందని ఇవి చెన్నయ్య కేసులో ఆంధ్రప్రదేశ్ లో తరఫున పంజాబ్ కు చెందిన చమార్ పరిషత్ నాయకుడు దేవేందర్ సింగ్ సుప్రీంకోర్టును ఆశ్రయించారని సుప్రీంకోర్టు 2020 ఆగస్టు 26న వర్గీకరణ రాష్ట్రాలు చేసుకోవచ్చని జడ్జిమెంట్ ఇచ్చిందని అలాగే గత 30 సంవత్సరాల కాలంగా ఎస్సీ వర్గీకరణకు మందకృష్ణ మాదిగ అనేక మాదిగ సంఘాలు పోరాటం సాగిస్తున్న ఎమ్మార్పీఎస్ పోరాటం ఫలితంగా ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు అనుకూల మైన తీర్పు ఇచ్చిందని అన్నారు.

కొంతమందిమాల స్వార్థపరులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని వ్యతిరేకించడం దురదృష్టకరమని అన్నారు. వర్గీకరణ అంశంపై మాలలకి ఎక్కడ అన్యాయం జరిగిందో బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేశారు. ఒక తండ్రి ఇచ్చిన ఆస్తిని సోదరులు సమానంగా పంచుకోవాలని, ఒక్కరే అనుభవించాలని చూడడం న్యాయమా అని ప్రశ్నించారు. హర్ష కుమార్ కి ఇద్దరు కొడుకులు ఉన్నారని తన ఆస్తిని ఇద్దరు కొడుకులు సమానంగా పంచుతారా లేక ఒక కొడుకే ఇస్తారా అని నిలదీశారు. రాష్ట్రంలో శాంతిభద్రతల కు విఘాతం కలిగించేందుకు మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ కొంతమంది మాల లీడర్లు వైఎస్ఆర్సీపీ డైరెక్షన్లో మాల సోదరులను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలు కాలంగా ఎందరో యువకులు ప్రాణ త్యాగాలు చేశారని పేర్కొన్నారు. జనాభా ధమాషా ప్రకారం ఎస్సీలలో 59 ఉప కులాలకు సమానంగా రిజర్వేషన్ ఫలాలు అందుతాయి అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణకు అనుకూలమా వ్యతిరేకమా ప్రకటించాలని కోరారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకమైతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాదిగలు పార్టీ నుంచి బయటకు రావాలని కోరారు. అలాగే ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తున్న బీఎస్పీ పార్టీలో ఉన్న మాదిగలు కూడా పార్టీ నుంచి బయటకు రావాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇచ్చి అమలు చేసేందుకు సిద్ధమవుతున్నాయని ఆ ప్రభుత్వాలను కాపాడుకుంటామని అన్నారు. ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ మన రాష్ట్రంలో పుట్టింది కాదని వివరించారు. ఎస్సీ వర్గీకరణ పేరుతో మాదిగలను రెచ్చగొడుతున్నారని కొందరు చేస్తున్న ఆరోపణలు వాస్తవం లేదని అన్నారు. మాదిగలకు సమాన అవకాశాలు కల్పించాలని తప్ప రెచ్చగొట్టే అవకాశం లేదని అన్నారు. పోలీస్ శాఖలో న్యాయవ్యవస్థకు వ్యతిరేకించే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఆర్థికంగా మాదిగలకు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ఆర్డినెన్స్ తెచ్చి రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని కోరారు. రిజర్వేషన్లు నీ కులాల వారికి సమానంగా పంపిణీ జరగాలని కోరారు. ఈ సమావేశంలో మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక సభ్యులు పసలపూడి శ్రీనివాస్, రాజమండ్రి డివిజన్ అధ్యక్షులు రాచర్ల మురళి, కొమ్ము వెంకటరావు, సిందే హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణ
# రాజ్యాంగ విరుద్ధం

**మాజీ ఏం.పీ హర్షకుమార్**

**ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఆర్.టి. సీ కాంప్లెక్స్ వద్ద ఆందోళన నిర్వహించిన దళిత సంఘాలు నాయకులు**

**భారత్ బంద్ కార్యక్రమంలో మాజీ ఎంపీ జీవీ హర్ష కుమార్‌ను పోలీసులు అరెస్ట్**






**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పురాజ్యాంగ విరుద్ధమని మాజీ ఎంపీ జీవీ హర్ష కుమార్ అన్నారు. మంగళవారం భారత్ బంద్ పిలుపు లో భాగంగా రాజమహేంద్రవరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, మాల మహానాడు, దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ బంద్ దేశవ్యాప్తంగా చేస్తున్నదని తెలిపారు . ఆంధ్రప్రదేశ్ సంబంధించి సుప్రీంకోర్టు, కేంద్ర ప్రభుత్వం కలసి ఎస్సీ వర్గీకరణ కుట్రపూరితమైన తీర్పు ఇచ్చిందని అన్నారు. ఆర్టికల్ 341 సవరించకుండా షెడ్యూల్డ్ క్యాస్ట్ లో కులాలను కలపడం గాని, తీసివేయడం గాని కుదరదని అన్నారు. అంటరానితనం ప్రాతిపదికన ఎస్సీ కులాలు ఏర్పడ్డాయని అన్నారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పును దేశమంతా ఖండిస్తుందని అన్నారు. ఎస్సీలలో ఏబిసిడి వర్గీకరణ 341 అధికరణను సవరణ చేసి దళితులను విభజించాలని కోరారు. నరేంద్ర మోడీ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం దళితులను విభజిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మందకృష్ణ మాదిగకు ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ప్రధానమంత్రి మోడీ, తదితర బీజేపీ నేతలు ఓటు బ్యాంకు కోసం వాడుకుంటున్నారని అన్నారు. దేశంలో దళిత నేతలు మాయావతి, చంద్రశేఖర్ ఆజాద్, చిరాగ్ కుమార్ పాశ్వాన్ తదితర నేతలు వర్గీకరణను వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం మాల, మాదిగల లో చిచ్చు పెట్ట వద్దని కోరారు. ప్రముఖ న్యాయవాది మర్రి బాబ్జి, బీఎస్పీ నాయకులు ఇసుక పట్ల రాంబాబు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. వర్గీకరణను విరమించే వరకు ఉద్యమం కొనసాగుతుందని పేర్కొన్నారు. భారత్ బంద్ సందర్భంగా ఆందోళన నిర్వహిస్తున్న మాజీ ఎంపీ జీవి హర్షకుమార్ ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు, బిఎస్పి నాయకులు పట్నాల విజయకుమార్, పడమట గణేశ్వరరావు, కోరుకొండ చిరంజీవి, పాము బాబురావు, ఉల్లం రవి, కురువెళ్ళ భానుచందర్, ఏనుగుపల్లి రామకృష్ణ, కస్సె రాజేష్, సుందరపల్లి నాని, జి. వెంకటరమణ, అనంతలక్ష్మి, గారా త్రినాధ్, దాసి వెంకట్రావు, రేగుళ్ల బాల శ్రీధర్, చిరా రాజు ఏనుగుపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో
# విజయవంతమైన భారత్ బంద్






**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఎస్సి వర్గీకరణకి వ్యతిరేకంకా రామచంద్రపురం నియోజకవర్గంలో మాలల వర్గీకరణ పోరాట సమితి ఆధ్వర్యంలో భారత్ బంద్ నిర్వహించడం జరిగింది. ఎలాంటి అసంఘటిత ఘటనలకు అవకాశం ఇవ్వకుండా ప్రశాంతమైన వాతావరణంలో బంద్ కొనసాగడం జరిగింది. ఒక పక్క ఉక్కపోతే ఎండ కాస్తూ,మరోపక్క జోరువానలో కూడా నిరసన తెలియజేయడం జరిగింది.ఇటీవల కాలంలో సుప్రీంకోర్టు అదేశాలు మేరకు ఎస్సి వర్గీకరణకు తీర్పు ఇచ్చిన విషయం తెలిసినదే.అయితే ఎస్సి, ఎస్టీ వర్గీకరణకు వ్యతిరేకంగా రామచంద్రపురం మాల మహానాడు ఆధ్వర్యంలో భారత్ బంద్ ను దళితులు నిర్వహించారు.ఈ సందర్బంగా ఎస్సి నాయకులు మాట్లాడుతూ వర్గీకరణ అనేది భూటాకమని,అన్న దమ్ములా ఉండే మధ్య రాజకీయ స్వలాభం కోసమే ఎన్.డి.ఏ కూటమి ప్రభుత్వం వర్గీకరణ చేసిందదన్నారు. కలిసి ఉండే మధ్య వర్గీకరణ వర్గపోరు పెట్టి, చివరకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి రిజర్వేషన్లు రద్దు చేసే కుట్ర జరుగుతుందని తెలియజేశారు. ఇది ఇలా ఉండగా భారత్ బంద్ అని తెలిసినా కూడా ఆర్టీసీ సిబ్బంది యదావిధిగా బస్ లు తిప్పడం వలన స్థానిక అంబేద్కర్ విగ్రహం సెంటర్ లో స్వల్ప హుద్రుకత నెలకొంది. వెంటనే స్పందించిన రామచంద్రపురం సిఐ కడియాల అశోక్ వర్గీకరణ వ్యతిరేక సమితి నాయకులుతో మాట్లాడిన తరువాత సానుకూలంగా స్పందించి ప్రస్తుతమైన వాతావరణంలో బంద్ కొనసాగేలా మాలల వర్గీకరణ పోరాట సమితి కొనసాగించిది. ఈ సందర్బంగా ఎస్సి నాయకులు మాట్లాడుతూ కలిసి కట్టుగా ఉంటే ఎమ్ చేయలేము అని,స్వాత్రంత్ర రాకముందు బ్రిటిష్ వాళ్ళు భారతీయలను విభజించి పాలించు అనే సూత్రని ఇప్పుడు రాజకీయ నాయకులు పాటిస్తూ కులాలు మధ్య చిచ్చులు పెట్టి విభజించి పాలించే విధంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. వర్గీకరణను ఎట్టి పరిస్థితిలోను ఒప్పుకోమని ఎస్సి,ఎస్టీ వర్గీకరణ తీర్పు వెనక్కి తీసుకునే వరుకు మా నిరసనలు ప్రభుత్వంకి తెలియజేస్తూ ఉంటామని హెచ్చరించారు.మా ఐఖ్యత కోసం పోరాటాలు చేస్తూనే ఉంటామని తెలియంజేసారం. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మాజి ఎమ్ పి పి వినకోటి శ్రీనివాస్,బుంగ రాజు, అంబటి కృష్ణ మరియు నియోజకవర్గం మాల మహానాడు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధుల సంరక్షణకు ప్రభుత్వం స్వచ్ఛంద సేవా సంస్థలకు
# సహకరించాలి

**స్వర్ణాంధ్రలో జాతీయ వృద్ధుల దినోత్సవం**

**వృద్ధులకు దుస్తుల పంపిణీ**




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** సమాజంలో అయిన వాళ్ళు అందరూ ఉండి వృద్ధులు నిరాదరణకు గురవుతున్నారని వారిని ఆదుకోవడం కుటుంబ సభ్యులతో పాటు సమాజం కూడా బాధ్యతగా తీసుకోవాలని స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు లైన్ డాక్టర్ గుబ్బల రాంబాబు అన్నారు.బుధవారం ఉదయం స్థానిక లాలాచెరువులో గల స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో జరిగిన జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా వృద్ధులకు దుస్తుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ గత 26 సంవత్సరాలుగా స్వర్ణాంధ్ర సేవా సంస్థ వృద్ధులు, ఒంటరి జీవులు, నిరాశ్రయులను చేరదీసి వారికి సకల సౌకర్యాలు కల్పిస్తూ గౌరవప్రదమైన జీవితాన్ని అందిఒచడానికి కృషి చేస్తుందన్నారు. జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా వృద్ధుల సంరక్షణకు వారికి కనీస సౌకర్యాలు కల్పనకు ప్రభుత్వం తగు విధంగా ప్రోత్సాహం అందించి స్వచ్ఛంద సేవా సంస్థలకు సహకరించాలన్నారు. జిల్లాకు ఒక వృద్ధాశ్రమం నిర్మించి ఉచిత రీతిన దాన్ని ప్రభుత్వమే నడపాలని ఈ సందర్భంగా రాంబాబు కోరారు. స్వర్ణాంధ్ర సేవా సంస్థ నిర్వహణకు సహకరిస్తున్న నగర ప్రముఖులు, దాతలకు రాంబాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర కార్యదర్శి గంగాధర్,హరి కృష్ణ ,కుట్టు శిక్షణ టీచర్ దివ్య, చిన్నారి, జి వి వి లక్ష్మి, ఇలియాస్, బద్రి,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ విదేశీ పర్యటనలపై
# శ్వేతపత్రం విడుదల చేయాలి

**ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీయే.. ప్రజల తరుపున పోరాడేది కాంగ్రెస్**

**పీసీసీ మాజీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వానికి ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీయేనని పిసిసి మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు (సీడబ్ల్యూసీ) గిడుగు రుద్రరాజు అన్నారు.ఇటీవల ఎన్నికల్లో 11 సీట్లు వచ్చిన వైసీపీ అసెంబ్లీ సమావేశాలకు వెళ్ళే పరిస్థితి లేనందున ఇకప్రజల తరుపున పోరాడేది కాంగ్రెస్ మాత్రమే నని చెప్పారు.రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీలో ఉన్న పాత మిత్రులను తిరిగి కాంగ్రెస్ లోకి ఆహ్వానిస్తున్నామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం అవుతున్నామని చెప్పారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మహిళలకు ఉచిత బస్ సదుపాయం, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు,మహిళలకు రూ.15 వేలు జమ వంటి హామీలు అమలు చేయడంలేదని రుద్రరాజు విమర్శించారు.ప్రత్యేక హెూదా, పోలవరం గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రాన్ని అడగడం లేదన్నారు.రాష్ట్రంలో 16 మంది ఐపీఎస్ అధికారులను పనిష్మెంట్ పేరుతో కూర్చోబెట్టి జీతాలు ఇవ్వడం సరైన పద్దతి కాదని హితవు పలికారు. ఫైళ్ళు తగలబెడుతున్న ఉద్యోగులు, అధికారులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.గత వైసీపీ ప్రభుత్వ తప్పిదాలు కూటమి ప్రభుత్వం చేయకూడదని సూచించారు.ప్రధాని మోడీ విదేశీ పర్యటనలపై శ్వేతపత్రం విడుదల చేయాలని గిడుగు రుద్రరాజు డిమాండ్ చేశారు.మోడీ విదేశీ పర్యటనలపై ప్రజలకు, దేశానికి ఏం ప్రయోజనం ఒనగూడిందో తెలియాలంటే శ్వేత పత్రం విడుదల అవసరమన్నారు.మోడీ వల్ల కార్పొరేట్ కంపెనీలకు ముఖ్యంగా అంబానీ అదానికి లబ్ది కలుగుతోందని ఆరోపించారు.అదాని,సెబీ సంస్థ ఛైర్మన్ సంబంధాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు.దీనిపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని తమపార్టీ డిమాండ్ చేస్తున్న అంశాన్ని ఆయన ప్రస్తావించారు.సోలార్ పై పెద్ద స్కాం జరుగుతోందని ఆరోపించారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ రాజమండ్రి సిటీ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్,సిటీ ఇన్చార్జి బోడా వెంకట్, సీనియర్ నాయకుడు టి.కె.విశ్వేశ్వరరెడ్డి, కిషోర్ జైన్, అబ్దుల్లా షరీఫ్,షెహన్ షా తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా ఫణి మోహన్ బాధ్యతలు

**మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు**



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ తూర్పు గోదావరి జిల్లా సీతానగరం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా ఎ.ఫణి మోహన్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక జనసేన నాయకులు ప్రశాంత్ కుమార్ చౌదరి, కట్టా సత్యనారాయణ, చిడిపి నగేష్, మామిడాల సుబ్బు, దాసరి రమేష్, బొబ్బిరెడ్డి సూరిబాబు, కావల సురేష్, రాపాక మణి తదితరులు వారిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## ధరల నియంత్రణ కమిటీ సభ్యునిగా గొట్టిముక్కల



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా ధరల నియంత్రణ కమిటీ సభ్యునిగా గొట్టిముక్కల అనంతరావు నియమితులయ్యారు. జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఉత్తర్వులు జారీ చేసారు. జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ఉన్న ఈ కమిటీలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు కమిటీ సభ్యులుగా ఉంటారు. ప్రతీ నెల జిల్లా కలెక్టర్ ఆధ్వ ర్యంలో ఈ కమిటీ సమావేశమై ధరల నియంత్రణ పై తీసు కున్న చర్యలను పర్యవేక్షిస్తారు. అనంతరావు మాట్లా డుతూ నిత్యావసర వస్తువులు అధిక ధరలకు అమ్మితే చర్యలు చేపడ తామన్నారు. జిల్లాలో తనిఖీలు చేపడతామన్నారు. డిపిఎంసి సభ్యునిగా నియమించినందుకు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## నారాయణ ఇ టెక్నో పాఠశాలలో ఇన్వెస్టిట్యూర్ సెర్మని వేడుకలు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక ఆర్యాపురంలోని నారాయణ ఇ-టెక్నో పాఠశాలలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభోత్సవం సందర్భంగా ఇన్వెస్టిట్యూర్ సెర్మనీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ.జి.ఎమ్. ఎన్. శ్రీనివాసరెడ్డి (రాజమండ్రి డివిజన్) జోనల్ కోఆర్డినేటర్స్,ఆర్.అండ్ డి. హెడ్స్,ఆర్.ఐ.షేక్ అలీషా, క్లస్టర్ ప్రిన్సిపాల్ ఏ.నీరజా రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ఏస్.విజయలక్ష్మి ప్రిన్సిపాల్ సునీత సాగర్ మరియు సాఫ్ట్ స్కిల్స్ హెడ్ డి.రాధాకృష్ణ పాల్గొని స్టూడెంట్ క్యాబినేట్ ఎన్నికల ఫలితాల వేడుకను జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించారు. నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులను అతిథులు బ్యాడ్జీలతో సత్కరించారు. ముఖ్య అతిథి ఎన్. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ చిన్న వయసు నుండే నాయకత్వ నైపుణ్యాలతో సమాజ భవిష్యత్తును తీర్చిదిద్దేలా బాధ్యతాయుతంగా విద్యార్థులు ముందడుగు వేయాలని, నేటి బాలలే రేపటి పౌరులని తెలియజేశారు. ఆర్.ఐ. షేక్ అలీషా విద్యార్థులను ప్రోత్సహిస్తూ మాట్లాడారు. అతిథులను సత్కరించు కార్యక్రమంలో క్లస్టర్ ప్రిన్సిపల్, కో-ప్రిన్సిపాల్స్, అకాడమిక్ డీన్ బి.వీరేంద్ర,వైస్ ప్రిన్సిపల్స్ డి.దీప్తి, డి.రాజేశ్వరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా సాఫ్ట్ స్కిల్స్ మెంటర్ దివ్య వ్యవహరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఫార్మా కంపెనీలో అగ్ని ప్రమాదం

**అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం సెజ్ లో జరిగిన అగ్ని ప్రమాదంపై వెలగపూడి సచివాలయంలో మంత్రి సుభాష్ ప్రెస్ మీట్**



**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** వెలగపూడి సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అనకా పల్లి జిల్లా అచ్చుతాపురం సెజ్ లో ఎస్సెంటి అడ్వాన్స్ సైన్సస్ ప్రవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీలో రియాక్టర్ విస్ఫోటనం కారణంగా బుధవారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది ఈ ఘటనలో 25 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి దురదృష్టవశాత్తు వీరిలో ముగ్గురు మరణించారని తెలియజేసారు. మంత్రి సుభాష్ వెంటనే కర్మాగార శాఖ అధికారులను ప్రమాదా స్థలానికి పంపి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతుందని విలేకరుల సమావేశంలో తెలియజేయడం జరిగింది.

# ఆడ పిల్లల్ని కాపాడకపోతే మానవ జాతే ప్రశ్నార్థకం..!



**ప్రతీ విద్యార్థి బాలిక రక్షణ బాధ్యత నాదే**
**ప్రతీ విద్యా సంస్థలకూ కానిస్టేబుల్ నిఘా**
**ఎంతెత్తు ఎదిగినా నేటికీ మహిళలపై వివక్షతే**
**ప్రతీ సమస్యకూ పరిష్కారం దొరుకుతుంది**
**బాలికలు, మహిళలు ధైర్యంతో సాగాలి**



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మన ఆడ పిల్లల్ని మనమే కాపాడు కోపోతే భవిష్యత్తులో మహిళా జాతి అంతరించి మానవ జాతి ఉనికే ప్రశ్నార్థకం అవుతుందని, అందువల్ల వారిని రక్షించు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఒకింత ఆందోళన వ్యక్తం చేశారు. బాల బాలికలు, మహిళల హక్కులు, వారి పరిరక్షణకు అవగాహన సదస్సులను నిర్వహించడం, చట్టాలను వివరించి, ఆపై వెళ్ళిపోతున్నాం. ఇది సరికాదని ఆమె అన్నారు. మనం ఇక్కడ కూర్చుని అవగాహన సదస్సులు పెట్టినంత మాత్రాన గ్రామాల్లోని ప్రజలకు అర్థమైపోదు. గ్రామ గ్రామాన ప్రజలకు నిరంతరం అవగాహన సదస్సులను నిర్వహించి వారికి అర్థం అయ్యే వరకూ చట్టాల గురించి వివరించాలని ఐసిడిఎస్ సిబ్బందికి ఆమె సూచించారు. చదువుకున్న, చదువుకోని ప్రతీ ఒక్కరికీ కూడా ఈ చట్టాలు పూర్తిగా అర్థం అయ్యేలా అవగాహన కల్పించాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందని సిబ్బందికి ఎమ్మెల్యే వివరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మిషన్ శక్తి పథకంలో అంతర్భాగంగా ఆడ పిల్లలను రక్షించండి - ఆడ పిల్లలను చదివించండి" (బేటీ బచావో బేటీ పఢావో) ప్రధాన లక్ష్యంతో 21 జూన్ నుంచి 4 అక్టోబర్ 2024 వరకూ నిర్వహిస్తోన్న 100 రోజుల నిరంతర ప్రత్యేక అవగాహనా ప్రచార కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరంలోని ఓ ప్రైవేట్ శుభకార్యాలు, కళా, సాంస్కృతిక వేదికపై శంఖవరం ఐసిడిఎస్ పథకం ఆధ్వర్యంలో శంఖవరం, రౌతులపూడి మండలాల్లోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినిలు, ఉపాధ్యాయ బృందాలు, అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది, పిల్లల తల్లి దండ్రులు, ప్రజలకు ప్రత్యేకంగా మహిళలు, బాలల హక్కులు, చట్టాలు, వాటి పరిరక్షణకు అవగాహనా సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సభికులతో పాటు వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులను ఉద్దేశించి ముఖ్య అతిథి ఎమ్మెల్యే సత్యప్రభ ప్రసంగించారు. విద్యా సంస్థల్లో కూడా ఏదోక సమయంలో విద్యార్థినిలకు తమను తాము కాపాడుకునే విధంగా వారికి మానసిక ధైర్యం వచ్చేలా అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. ఇంటికి వెలుగు ఇల్లాలి చదువు. ఆడపిల్లలను చదివించాలి. సంరక్షించాలి. ఆడ పిల్లలను కాపాడుకోపోతే రాబోయే కాలంలో మానవజాతి మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని, అందువల్ల ఆడ పిల్లలను రక్షించుకోడం మనందరి భాధ్యతని ఎమ్మెల్యే నిర్దేశం చేసారు. మహిళలు ఎంతటి విద్యావంతులైనా, ఎంతటి ఉన్నత స్థితికి ఎదిగినా ఇంకా నేటికీ వారి పట్ల ఎంతో కొంత వివక్షత ఉందని, అందుకు ఉదాహరణ కలకత్తా వైద్య విద్యార్థినిపై అత్యాచారం, హత్యని ఆమె వ్యాఖ్యానించారు. ప్రతీ గ్రామంలోను ప్రతీ ఒక్కరి స్థాయి నుంచి బాలికలను, మహిళలను గౌరవించి, రక్షిస్తే ప్రపంచ వ్యాప్తంగా అదొక సంప్రదాయంగా మారి బాలిక, మహిళలకు రక్షణ కలుగుతుందని ఎమ్మెల్యే వివరించారు. పాఠశాలల్లో బాలికలకు ఎదురయ్యే సమస్య పరిష్కారం అయ్యే వరకూ పోలీసులను అప్రమత్తం చేస్తానని, త్వరలో నియోజకవర్గంలోని ప్రతీ ఉన్నత పాఠశాలలోనూ బాలికల రక్షణకు పోలీసులను ఏర్పాటు చేస్తామని, బడి బాలికల రక్షణ బాధ్యత పూర్తిగా నాదే నన్నారు. బాలికలు, మహిళలు ఎన్ని కష్టాలు వచ్చినా వెనుదిరగ వద్దని, ప్రతీ సమస్యకూ పరిష్కారం దొరుకు తుందనీ, ధైర్యంతో ముందుకు కొనసాగూతూ పోతూంటే ఏ సమస్యా మీ దరిచేరదనీ ఎమ్మెల్యే వివరించారు. ఇటీవల కాలంలో విద్యా సంస్థల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగు తున్నాయని, వీటి నివారణకు ప్రతీ పాఠశాలలో కనీసం ఒక కానిస్టేబుల్ నైనా రక్షణగా ఉంచే ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్ తన అభిప్రాయంగా కోరారు. శంఖవరంలో ఓ పాఠశాలలో అటువంటి తప్పు జరిగితే ఓ విద్యార్థికి టీసీ ఇచ్చి పంపించారని దానికి రుజువుగా ఆయన చెప్పారు. ఈ విషయంపై తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు తాను టీసీ బాధితుడి పక్షాన నచ్చచెప్ప బోతే మీకు మనస్సాక్షి ఉందాని ఆ విద్యా సంస్థ యజమానురాలు నన్ను ప్రశ్నించారని, దాంతో ఆ సంధి ప్రయత్నం విరమించానని, ఇటువంటి పరిస్థితులు బడుల్లో ఉన్నాయని అన్నారు. అందువల్ల బడుల్లో బాలికల రక్షణకు ఎమ్మెల్యే ప్రధాన భూమిక పోషిస్తూ రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సురేష్ ఎమ్మెల్యే సత్యప్రభను కోరారు. పరిపాలనపై పూర్తి అవగాహన ఉన్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నారని, మహిళల భద్రత విషయంలో రాష్ట్రం అగ్రగామిగా ఉంటుందని తన ఆశాభావాన్ని వ్యక్తంచేస్తూ, నియోజకవర్గంలో బాలికలు, మహిళల భౌతిక రక్షణకు తన వంతు సహకారాన్ని అందిస్తానని పర్వత సురేష్ సభాముఖంగా హామీ ఇచ్చారు. భారత దేశంలోని మహిళలు అందరికీ సమాన హక్కులు ఉండాలని 1952 నాటి పార్లమెంటులో హిందూ కోడ్ బిల్లును భారత రత్న భీమారావ్ రామ్ జీ అంబేద్కర్ ప్రవేశపెట్టారని అన్నవరం సర్పంచ్, వైఎస్సార్ కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ కార్యదర్శి, కాకినాడ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శెట్టిబత్తుల కుమార్ రాజా పేర్కొన్నారు. ఇంట్లో ఉన్న మహిళలను వీధిలోకి అంబేద్కర్ తెస్తున్నాడని భావించి అవహేళన చేస్తూ హిందూ కోడ్ బిల్లును నాటి పార్లమెంటు ఆమోదించ నందుకు నిరసనగా మహిళలకు సమాన హక్కులు కల్పనే ధ్యేయంతో దేశంలోని మహిళల పక్షపాతిగా అంబేద్కర్ తన న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసిన త్యాగధనుడు అంబేద్కర్ అని ప్రస్తుతించారు. ఢిల్లీలో నిర్భయపై అత్యాచారం, హత్యా చేస్తే దేశ ప్రజ అంతా ఒక్కసారి ఉవ్వెత్తున లేచింది. ఉత్తుంగ తరంగంలా ఉద్యమాలు చేసాం. నిరసనలు తెలిపాం. ఆ నిరసన ఫలితంగా నిర్భయ చట్టం వచ్చింది. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలో టోల్ గేట్ వద్ద ఒక అమ్మాయిని పోకిరీలు అపహరిస్తే అప్పుడూ ఉద్యమించాం. ఆ ప్రభుత్వం దిశ చట్టం చేసింది. 2005 లో గృహ హింస నిరోధక చట్టం అమల్లోకి వచ్చింది. ఇలా ఎన్ని చట్టాలు చేస్తున్నప్పటికీ దేశంలో నేర ప్రవృత్తి తగ్గడం లేదని కుమార్ రాజా తన ఆవేదనను వ్యక్తం చేశారు. అందుకే ఇటువంటి అవగాహన సదస్సులను నిర్వహించ వలసి వస్తోందని కుమార్ వివరించారు. శంఖవరం మాజీ వైస్ ఎంపీపీ. బొమ్మిడి సత్యనారాయణ, అన్నవరం ఎంపిటీసీ సభ్యులు దడాల సతీష్, శంఖవరం మండలం తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు బద్ది రామారావు ప్రసంగించారు. దీనికి ముందు బాల్య వివాహాలు, బాలలపై లైంగిక వేధింపులు, బాలల అక్రమ రవాణ, బాలకార్మిక వ్యవస్థ, బాలల బిక్షాటన నిర్మూలన, లింగ నిర్ధారణ నిషేధం, చట్టం గృహ నివారణ, వరకట్నం నిషేధం, ఫోక్సో చట్టం, భారతీయ న్యాయ సంహిత, మహిళా సాధికారత స్వావలంబన వంటి పలు అంశాలపై జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారిత అధికారిణి ప్రవీణ, శంఖవరం, రౌతులపూడి మండలాల శిశు అభివృద్ధి సేవా పథక అధికారణి తేపర్తి దేవీరత్న పద్మావతి సభకు వివరించి అవగాహన కల్పించారు.

## రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర విద్యుత్ జేఏసీ కృతజ్ఞతలు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** విద్యుత్ శాఖలో 2022లో పీ ఆర్ సీ అగ్రిమెంట్లో మేనేజ్మెంట్ జేఏసీ మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం ఉద్యోగస్తులకు స్కిల్ ఎలాంటి రూపాయలు కోత లేకుండా రూ.2.60లక్షల వరకు మాక్సిమం స్కేలు ఇస్తామని మేనేజ్మెంట్ జేఏసీ మధ్య ఒప్పందం జరిగినది.కానీ దీన్ని ఉల్లంఘించి మేనేజ్మెంట్ వారు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ ఉత్తర్వులు ప్రకారం మాస్టర్ స్కేల్ అమలు చేయకుండా ప్రతి క్యాడర్ కి టైం స్కేల్ పెట్టారు.2022 నుండి ఇప్పటి వరకు టైం స్కేల్ అమలు చేస్తున్నారు. దీనివల్ల సీనియర్ మోస్ట్ ఉద్యోగస్తులకు,రిటైర్ అయినటువంటి ఉద్యోగస్తులకు నష్టం జరిగిందని జేఏసీ భావించి,అప్పుడున్న రాష్ట్ర జేఏసీ నాయకత్వం గానీ,ఇప్పటి కొనసాగుతున్న రాష్ట్ర జేఏసీ నాయకత్వం కానీ పట్టువదలని విక్రమార్కుల్లా అటు ప్రభుత్వంతో ఇటు మేనేజ్మెంట్ తో అనేక మార్లు చర్చలు జరిపి విజయం సాధించినందుకు రాష్ట్ర జేఏసీ నాయకత్వానికి ధన్యవాదములు, ఈ జే ఏ సీ లో ఉన్న ట్రేడ్ యూనియన్స్, అసోసియేషన్స్, నాయకత్వాలు వల్ల ఈ ఘనమైన విజయాన్ని మన సాధించడం జరిగింది. ఇది అందరి విజయం ఇదే ఐకమత్యంతో దీర్ఘకాలంగా పెండింగ్ ఉన్నటువంటి కాంట్రాక్ట్ లేబర్ సమస్య గాని, ఈపీఎఫ్ టు జిపిఎఫ్ సమస్య గాని, ఎనర్జీ ఎస్టేట్స్ గ్రేటు సమస్యలు గాని, మెడికల్ పాలసీ గాని, కన్వర్షన్స్ సమస్య గాని,మొదలైనవి మరెన్నో మనం సాధించుకోవాల్సిన అవసరం ఉన్నది రాబోయే రోజుల్లో జరగబోవు ప్రైవేటైజేషన్ కూడా మనం ఐక్యతతో ఎదుర్కోవాల్సిన అవసరం ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వానికి ట్రాన్స్కో మేనేజ్మెంట్ కి ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కంపెనీ సెక్రటరి పీ ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.

## అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

**సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**




**రంపచోడవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** కలకత్తా వైద్య విద్యార్థిని పై జరిగిన అత్యాచారం హత్య నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ సిఐటియు రంపచోడవరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు ముందుగా స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మట్ల వాణిశ్రీ, పల్లపు వెంకట్ మాట్లాడుతూ 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో మహిళలపై జరుగుతున్న దాడులు ఆగడం లేదని మొన్న 78వ స్వతంత్ర వేడుకలు జరుపుకుంటున్న సమయంలో కలకత్తాలో వైద్య విద్యార్థిని పై అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటన యావత్ దేశాన్ని కలిసి వేస్తుందని ప్రాణాలను రక్షించే వైద్యుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని అత్యాచారం ఆ కళాశాల ప్రిన్సిపల్ అక్కడ ఆధారాలను తారుమారు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఇది చూడడానికి ఇండస్ట్రీ ప్రణాళిక ప్రకారం జరిగినది కనిపిస్తుందని మరోపక్క పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న మమతా బెనర్జీ, హోంమంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి మంత్రిగా ఉండి కూడా నిందితుల్ని శిక్షించకుండా ఆమె కూడా రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలియజేస్తున్నారని ఇది చూస్తుంటే అక్కడ ఉన్న సంఘటన దేవరపల్లి నుంచి ఎందుకే ఇలా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మరోపక్క సుప్రీంకోర్టు సుమోటోగా ఈ కేసును స్వీకరించి రాష్ట్ర ప్రభుత్వంపై కాలేజీ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తు పదిమంది సభ్యులతో కూడిన ఒక కమిటీని నియమించి విచారణ జరిపిస్తున్నారని అన్నారు. నాటి దిశ నుండి నేడు వైద్య విద్యార్థిని వరకు జరిగిన దాడులను అరికట్టడంలో మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని మహిళల రక్షణ కోసం ప్రతిష్టమైన చట్టాలను తీసుకుని వచ్చి వాటిని అమలు చేసి మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు కొమరం,చెల్లాయమ్మ, కళింకోట,రమనమ్మఆశ యునియన్ జిల్లా నాయకులు సారపు, మంగాయమ్మ,వీరవతుల, మర్థమ్మ.మధ్యాహ్నం భోజనం కార్మికులు యూనియన్ నాయకులు కూర, కుమారి, కె.వీరమని, వెలుగు వి.వో.ఎ.లు యూనియన్ జిల్లా కార్యదర్శి అరగటి, రామకృష్ణ, జిల్లా నాయకులు నరసింహ తదితర అంగనివాడి, ఆశ,మధ్యాహ్నం భోజనం కార్మికులు పాల్గొన్నారు.

## చీపురుపల్లి పీహెచ్సీలో ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం చీపురుపల్లి పిహెచ్సిలో వైద్యాధికారి ఆధ్వర్యంలో ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం జరిగింది. ప్రతి ఒక్కరు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలని వైద్యాధికారి కోరారు.వచ్చిన రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేసారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాది కారి ఎన్.రాజు,ఎం ఎల్ హెచ్ పి సుందరి, ఏ ఎన్ ఎం మంగ, ఆశాలు విజయ, నాగమణి పాల్గోన్నారు.

## జిల్లా స్థాయి పోటీల కు సీతానగరం పువ్వాడ సత్యమాంబ ఉన్నత పాఠశాల విద్యార్థులు



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఈ నెల 23 న జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా స్థానిక సీతానగరం పువ్వాడ సత్యమాంబ స్మారక ప్రభుత్వ ఉన్నత పాఠశాల జిల్లా నందు మోడల్ మేకింగ్, స్పేస్ క్విజ్, పోస్టర్ మేకింగ్ విభాగాలలో ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాల విద్యార్థులు కు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలు మండల విద్యాశాఖధికారి పర్యవేక్షణ లో జరుగగా మోడల్ మేకింగ్ విభాగం నుండి జిల్లా పరిషద్ పాఠశాల వెదుళ్లపల్లి విద్యార్థులు మనోహర్, మురళి లు, పోస్టర్ మేకింగ్ విభాగం నుండి ప్రభుత్వ ఉన్నత పాఠశాల సి హెచ్. దుర్గ నందిని, క్విజ్ విభాగం లో జిల్లా పరిషద్ రఘుదేవపురం విద్యార్థులు ప్రసాద్, జాహ్నవి లు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమం లో క్విజ్ నిర్ణేతలుగా కె. సతీష్ బాబు, మోహన్ లు వ్యవహారించారు. గెలుపొందిన వారిని ఉపాధ్యాయులు అభినందించారు. గెలుపొందిన వారు రేపు రాజమహేంద్రవరం ఎస్కేవిటి స్కూలు నందు మధ్యాహ్నం 1గంటకు జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎం. వీరభద్ర రావు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, పీడీ సింహాద్రి, సీఆర్ పీ బేగం తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన శంఖవరం

# ఐసిడిఎస్ "మిషన్ శక్తి"



గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు

విద్యార్థి విజేతలకు బహుమతులు

ప్రధాన ఉపాధ్యాయులకు జ్ఞాపికలు

ఆదర్శ మాతృమూర్తులకు చీరల కానుకలు



**శంఖవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మిషన్ శక్తి పథకంలో అంతర్భాగంగా ఆడ పిల్లలను రక్షించండి - ఆడ పిల్లలను చదివించండి" (బేటీ బచావో బేటీ పఢావో) ప్రధాన లక్ష్యంతో 21 జూన్ నుంచి 4 అక్టోబర్ 2024 వరకూ నిర్వహిస్తోన్న 100 రోజుల నిరంతర ప్రత్యేక అవగాహనా ప్రచార కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం, రౌతులపూడి మండలాల్లో నిర్వహించిన పలు కార్యక్రమాలు విజయవంతం అయ్యాయి. ఈ నేపథ్యంలో శంఖవరం మండలం అన్నవరంలోని ఓ ప్రైవేట్ శుభకార్యాల, కళా, సాంస్కృతిక వేదికపై శంఖవరం ఐసిడిఎస్ పథకం ఆధ్వర్యంలో శంఖవరం, రౌతులపూడి మండలాల్లోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినిలు, ఉపాధ్యాయ బృందాలు, అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది, పిల్లల తల్లి దండ్రులు, ప్రజలకు ప్రత్యేకంగా మహిళలు, బాలల హక్కులు, చట్టాలు, వాటి పరిరక్షణకు అవగాహనా సదస్సును బుధవారం నిర్వహించారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమం కూడా విజయవంతం అయ్యింది. దీంతో కార్యక్రమ నిర్వాహకులకు మంచి పేరు వచ్చింది. దీంతో వారు సంతృప్తి వ్యక్తం చేస్తూ కాసింత ఊరట పొందారు. ఉదయం 10 గంటలకు జ్యోతి ప్రజ్వలనం చేసి సభను ప్రారంభించారు. ముఖ్య వక్తల ప్రసంగాలు అనంతరం సభ ముఖ్య ఘట్టాలకు చేరుకుంది. మిషన్ శక్తి - ఆడపిల్లను రక్షిద్దాం ఆడపిల్లను చదివిద్దాం కార్యక్రమంలో భాగంగా మహిళలు, బాలల చట్టాలపై శంఖవరం మండలంలోని 9, రౌతులపూడి మండలంలోని 5 జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాలల విద్యార్థినిలకు ప్రతిభాపాటవ పోటీలను నిర్వహించారు. బాలల చట్టాలు, ఆదర్శ బాలల స్నేహ పూర్వక గ్రామాలు అనే అంశంపై ఇటీవల నిర్వహించిన వ్యాస రచన పోటీల్లోని 14 మంది ప్రథమ స్థానం, మరో 14 మంది ద్వితీయ స్థానం విభాగాల్లో విజేతలు కాగా వీరు మొత్తం 28 మందికీ ఐసిడిఎస్ తరఫున జ్ఞాపికలు, ధృవ పత్రాలను ఎమ్మెల్యే బహూకరించారు. అలాగే ఆడపిల్లను రక్షించండి - ఆడపిల్లను చదివించండి అనే అంశంపై ఉపన్యాస (వక్తృత్వ) పోటీల్లోని 14 మంది ప్రథమ శ్రేణి విజేత విద్యార్థినిలకు 14 బహుమతులను ఎమ్మెల్యే అందించారు. ఆడపిల్లను రక్షించండి - ఆడపిల్లను చదివించండి అంశంలో ఆదర్శ మాతృ మూర్తులుగా ఎంపికైన (ఎన్నిక కాదు) 14 మంది తల్లులకు చీరలను, జ్ఞాపికలను, అలాగే ఆయా పాఠశాలల విద్యార్థినిలతో ఆయా కార్యక్రమాలను సజావుగా చేపట్టడానికి సహకరించిన 14 మంది స్త్రీ, పురుష ప్రధాన ఉపాధ్యాయులకు జ్ఞాపికలను ఐసిడిఎస్ సంస్థ తరఫున ఎమ్మెల్యే సత్యప్రభ, ఇతర అతిథులూ బహూకరించారు. ఇక చివరిగా రెండు మండలాల నుంచి 16 మంది గర్భవతులకు ఎమ్మెల్యే సత్యప్రభ సమక్షంలో సామూహిక సీమంతాలు చేసారు. ప్రతీ గర్భిణీ నుదుటిన ఎమ్మెల్యే కుంకుమను దిద్ది, వారి ముంజేతులకు గాజులను తొడిగి పసుపు, కుంకుమ, ఫల, పుష్పాలను, రవిక గుడ్డలను ఎమ్మెల్యే సత్యప్రభ అందించి ఆశీర్వదించారు. కార్యక్రమం విజయవంతం అయ్యిన ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభను, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారిత అధికారిణి ప్రవీణకు శాలువాలను కప్పి ఘనంగా సత్కరించారు. వందే మాతరం గీతంతో ప్రారంభమైన సభా వేడుక కార్యక్రమం జాతీయ గీతం జనగణమన ఆలాపనతో పరిసమాప్తి ఐంది. ఈ కార్యక్రమంలో అన్నవరం గ్రామ ప్రథమ పౌరుడు, సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా, అన్నవరం ఎంపీటీసీ సభ్యులు దడాల సతీష్, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారిత అధికారిణి ప్రవీణ, శంఖవరం, రౌతులపూడి మండలాల శిశు అభివృద్ధి సేవా పథక అధికారిణి తేపర్తి దేవీరత్న పద్మావతి, శంఖవరం, పెదమల్లాపురం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు శెట్టిబత్తుల శ్రీరామ్ రాజీవ్ కుమార్, సందీప్, శంఖవరం మండలం విద్యాశాఖాధికారి సూరిశెట్టి వెంకటరమణ, ఐసిడిఎస్ శంఖవరం, కత్తిపూడి, రౌతులపూడి గ్రేడ్ 1 ఈవోలు వింజమూరి వివి.అరుణశ్రీ, బి.వెంకటరజని, జానకీలక్ష్మి, రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు వెన్నా ఈశ్వరుడు(శివ), పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్, శంఖవరం మండలం మాజీ వైస్ ఎంపీపీ. బొమ్మిడి సత్యనారాయణ, అన్నవరం మాజీ సర్పంచులు మెరపల నర్సయ్య, రజాల చిట్టిబాబు, శంఖవరం మండలం తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు బుద్ది రామారావు, కార్యదర్శి ఓలేటి లక్ష్మీనారాయణ, కోశాధికారి ఉల్లి వీరభద్రరావు, శంఖవరం కస్తూర్బా బాలికా విద్యాలయ ప్రైరిన్సిపాల్ బీరా బాలామణి కుమారి, ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ కె.కృష్ణవేణి, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుని బి.టి.లక్ష్మి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కలకత్తా ఘటనకు నిరసనగా బిల్డర్ చిన్న

# ఆధ్వర్యంలో కొవ్వుత్తుల ర్యాలీ



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: కలకత్తాలో ట్రైనీ డాక్టర్ మోమిత పై జరిగిన అత్యాచారం, హ్యత ఘటనను నిరసిస్తూ, స్థానిక 28 వ వార్డు రామాలయం సెంటర్ లో రాజమండ్రి బీ. సి సంక్షేమ సంఘం ప్రెసిడెంట్.. బిల్డర్ చిన్నా ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవ హారంగా ఏర్పడ్డారు . దోషులను కఠినంగా శిక్షించాలని, మహిళలకు రక్షణ కల్పించాలని నినదించారు. ఇన్నిస్పేట కోపరేటివ్ బ్యాంకు వైస్ చైర్మన్ గేడి అన్నపూర్ణ రాజు, బూర కనక లింగేశ్వరావు, పోతల సతీష్, గాడి తాత రావు, దువడా గౌరీ శంకర్, సంకు సత్తి రాజు, ఆర్. వంశీ..బి . రమణ.. యు . సూర్య.. ఆర్ వీరబాబు, కె సత్య వతి, పద్మ.. దేవి, మార్గాని సుశీల, నందమ్ స్వామి,శివ, మున్నా,రాయుడు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి..

# ప్రాణదాతలు కండి

### ప్రముఖ యోగా గురువు శ్రీనివాస్



**కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** శ్రీ స్వామి వివేకానంద యోగా ఆశ్రమం అండ్ హనుమాన్ వ్యాయామ కళాశాల వారు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి నిత్యం రక్తదానం చేస్తూ ఆ అనారోగ్యంతో బాధపడే వారికి ప్రాణాలు నిలుపుతున్నారు. ఈ భాగంగానే యానం నుంచి సామర్లకోట నడిపల్లి వెంకట్ అనే వ్యక్తి బందులు ఇంటికి వెళుతూ ఉండగా లారీ యాక్సిడెంట్ గురైన వ్యక్తికి బ్లడ్ తీవ్రంగా పోవడంతో బ్లడ్ అవసరం కొరకు శ్రీ స్వామి వివేకానంద యోగా ఆశ్రమం వారిని దేవరపల్లికి చెందిన వారి బంధువులు సంప్రదిస్తే ఆ మేరకు ఆ యాక్సిడెంట్ గురైన వ్యక్తికి బ్లడ్ ఇవ్వడం కోసం కొత్తపేట హనుమాన్ వ్యాయామ కళాశాల స్టూడెంట్స్ మరియు యోగా స్టూడెంట్స్ వెళ్లి యాక్సి డెంట్ గురైన వ్యక్తికి బ్లడ్ ఇప్పించడం జరిగింది.రక్తం ఇచ్చిన దాతలు పి ప్రవీణ్ ఎన్ మధు ఎల్ దుర్గేష్ ఏ సాత్విక్ రక్తం ఇచ్చిన దాతలు అని యోగా గురువు డాక్టర్ జిమ్ యోగా శ్రీనివాస్ అన్నారు అమలా పురం గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న తల సేమియా పేషెంట్లకి కర్ని స్త్రీలకు మరియు రక్తహీనతతో బాధపడే వారికి పది చేత రక్తదానం చేయించినట్టు పత్రిక ముఖంగా తెలియజేశారు.

# మండపేటలో బంద్ ప్రశాంతం



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎస్ సి వర్గీకరణ కు వ్యతిరేకంగా చేపట్టిన భారత్ బంద్ మండపేట లో ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుండీ మాల మహానాడు కార్యకర్తలు, జై భీమ్ సభ్యులు పెద్ద సంఖ్య లో ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు వెంటపల్లి జాన్ మార్క్ తదితరులు ఆద్వర్యంలో ప్రకాశం మునిసిపల్ స్కూల్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మెయిన్ రోడ్ కేపి రోడ్ ల్లో అన్ని వాణిజ్య సముదాయాలు, షాపులు మూయించారు. అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు మూతపడ్డాయి. మార్కెట్ లో అన్ని షాపులు మూసి వేశారు.ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మండపేట టౌన్ ఎస్ ఐ హరి కోటి శాస్త్రి పోలీసులు బందోబస్తు నిర్వహించారు. పెద్ద కాల్వ, సత్యశ్రీ సెంటర్, బస్ స్టాండ్, కరాచీ సెంటర్, కలువ పువ్వు సెంటర్, ఏడిద రోడ్ జంక్షన్, రథం సెంటర్, పాటి మీద, మారేడు బాకా సెంటర్ ల్లో పోలీస్ పహారా ఏర్పాటు చేశారు.

## నామాడి వారి ఆధ్వర్యంలో

# భారత్ బంద్



**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్**

రామచంద్రపురం రూరల్ మలపాడు, నదురుబాధ, కొత్తూరు, తదితర ప్రాంతాలలో ప్రశాంతమైన వాతావరణంలో భారత్ బంద్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నామాడి ఆనంద్(ఎలక్ట్రికల్ ఫోర్ మాన్ రిటైర్ )మాట్లాడుతూ ఎస్సి,ఎస్టీ లందరు అన్న దమ్ములా ఉంటే రిజర్వేషన్ పేరుతో చిచ్చు పెట్టి విడగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తాం అని,కాని విభజించు పాలించే పక్రియ మానుకోవాలని అన్నారు.ఇలాంటి సందర్భాలు చూస్తుంటే రాబోయే కాలంలో రిజర్వేషన్లు పూర్తిగా నిర్మూలించే పరిస్థితి నెలకొంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బుంగ అఖిల్ కుమార్,నామాల సంతోష్ కుమార్,పంద్రి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వ మానవాళి స్వేచ్ఛా స్వాతంత్రాలతో జీవించాలి

### నగరంలో శాంతి ర్యాలీ




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** సమాజంలో చక్కటి విలువలు నెలకొల్పి, కుల మతాలకు అతీతంగా సర్వ మానవాళి స్వేచ్ఛా స్వాతంత్రాలతో జీవించాలని కోరుతూ మానవతా సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న శాంతి ర్యాలీ వారోత్సవాలాలో భాగంగా బుధవారం ఉదయం రాజమహేంద్రవరం శాఖ అధ్యక్షులు పి.కృష్ణ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యం లో శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగింది.సిటీ మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్ హెడ్ మాస్టర్ రామారావు మానవత పతాకంతో స్వాగతం పలికి ర్యాలీ ప్రారంభించారు.మానవతా కన్వీనర్ బి ఎస్ ఎన్ మూర్తి, పూర్వ అధ్యక్షులు బూరగడ్డ మురళి, కార్య నిర్వాహక సభ్యులు సాయిబాబా, శ్రీరామ్మూర్తి, విజయ కిరణ్, పి.అప్పారావు, బొదిరెడ్ల అప్పారావు,శ్రీనివాసన్, శాస్త్రి, ఎస్ గోపాల కృష్ణ ,పాల రామ ప్రసాద్ రెడ్డి, హైస్కూలు అధ్యాపక సిబ్బంది , షుమారు 50 మంది విద్యార్థిని విద్యార్థులు ఆనందోత్సాహాలతో పాల్గొని ర్యాలీ ని విజయవంతం చేసారు.ఈ కార్యక్రమానికి కొమ్మ శ్రీనివాస్ ఎంతో సహకరించినందుకు వారికి,మానవతా కార్యనిర్వాహక సభ్యులు ధన్యవాదములు తెలిపారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో

# విజయవంతమైన భారత్ బంద్

### ఎస్సీ వర్గీకరణ ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోము









**అమలాపురం / అంబాజీపేట విశ్వంవాయిస్ న్యూస్ ప్రతినిధి :** ఎస్సి వర్గీకరణకి వ్యతిరేకంగా అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మాలల వర్గీకరణ పోరాట సమితి ఆధ్వర్యంలో భారత్ బంద్ బుధవారం జరిగింది. ఎలాంటి అసం ఘటిత ఘటనలకు అవకాశం ఇవ్వకుండా ప్రశాంతమైన వాతావరణంలో బంద్ కొనసాగడం జరిగింది. కొన్నిచోట్ల వర్షం అయినప్పటికీ విజయవంతంగా బంద్ కొనసాగింది. ఒక పక్క ఉక్కపోతే ఎండ కాస్తూ,మరోపక్క జోరువానలో కూడా నిరసన తెలియజేయడం జరిగింది.ఇటీవల కాలంలో సుప్రీంకోర్టు అదేశాలు మేరకు ఎస్సి వర్గీకరణకు తీర్పు ఇచ్చిన విషయం తెలిసినదే.అయితే ఎస్సి, ఎస్టీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు కోనసీమ జిల్లాలో ఉన్న ప్రతి మండలంలో మండల జేఏసీల ఆధ్వర్యంలో ప్రశాంతంగా బంద్ జరిగింది. ఉదయం స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేశారు, ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలు, హై స్కూల్, ప్రైమరీ, కార్పొరేట్ స్కూల్స్ స్వచ్ఛందంగా బుధవారం సెలవు ప్రకటించారు. ఈసందర్బంగా ఎస్సి నాయకులు మాట్లాడుతూ వర్గీకరణ అనేది భూటాకమని,అన్న దమ్ములా ఉండే మధ్య రాజకీయ స్వలాభం కోసమే ఎన్.డి.ఏ కూటమి ప్రభుత్వం వర్గీకరణ చేసిందదన్నారు. కలిసి ఉండే మధ్య వర్గీకరణ వర్గపోరు పెట్టి, చివరకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి రిజర్వేషన్లు రద్దు చేసే కుట్ర జరుగుతుందని తెలియజేశారు. ఎస్సి నాయకులు మాట్లాడుతూ కలిసి కట్టుగా ఉంటే ఏమి చేయలేము అని,స్వాతంత్ర రాకముందు బ్రిటిష్ వాళ్ళు భారతీయలను విభజించి పాలించు అనే సూత్రని ఇప్పుడు రాజకీయ నాయకులు పాటిస్తూ కులాలు మధ్య చిచ్చులు పెట్టి విభజించి పాలించే విధంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. వర్గీకరణను ఎట్టి పరిస్థితిలోను ఒప్పుకోమని మాల మహానాడు సంఘాలు స్పష్టం చేశాయి. మాలల పంతం చంద్రబాబు అంతం అంటూ నినాదాలు చేశారు.

## ఎస్సీ వర్గీకరణ

# ఓటు బ్యాంకు కోసమే

### వైఎస్ఆర్సిపి నాయకులు నక్కా రాంబాబు .. కోరుకొండలో భారత్ బంద్ సంపూర్ణం



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** ఓటు బ్యాంకు రాజకీయం కోసమే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్డీఏ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు సహకరించారని వైఎస్ఆర్సిపి నాయకులు నక్కా రాంబాబు పిట్టా కృష్ణ గొల్లవిల్లి ప్రవీణ్ తదితరులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం భారత్ బంద్ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సమితి ఆధ్వర్యంలో సంపూర్ణమైంది. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ విద్యాసంస్థలు, వ్యాపారస్తులు బంద్ కు పూర్తిగా సహాయ సహకారాలు అందించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఇన్నాళ్లు అన్నదమ్ముల కలిసి ఉన్న మాల,మాదిగలను ఎస్సీ వర్గీకరణ పేరుతో విడదీసి ఓటు రాజకీయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యానికి పూర్తి వ్యతిరేకమని, తీర్పును తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. సుప్రీంకోర్టు తీర్పును పునః పరిశీలన చేయాలని, లేనిపక్షంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సమితి చేస్తున్న కార్యక్రమాలకు ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. భారత్ బంద్ సందర్భంగా కోరుకొండ ప్రధాన రహదారుల మీదగా భారీ ర్యాలీ నిర్వహించి ఎన్డీఏ ప్రభుత్వం వ్యతిరేకంగా నినాదాలు చేసి రాస్తారోకో నిర్వహించారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సమితి నాయకులు, సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రశాంతం వాతావరణంలో

# విజయవంతమైన బంద్





**అల్లవారం విశ్వం వాయిస్ న్యూస్ :** సుప్రీమ్ కోర్ట్ ఎస్సి వర్గీకరణ కు అనుకూలం గా తీర్పు ఇవ్వడం తో ఎస్సి లు తీర్పు కి వ్యతిరేకం గా రాష్ట్రం మరియు దేశ వ్యాప్తంగా ఎస్సి సంఘాలు బంద్ కి పిలుపును ఇవ్వడం తో,అల్లవరం మండలం లో బుధవారం బంద్ ప్రశాంతం గా జరిగింది. అధిక సంఖ్యలో అన్ని గ్రామాల ఎస్సీ నాయకులు కలిసి పాఠశాల లు , ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపార సంస్థలు, మద్యం షాప్ లు మూయించి వేసి నిరసన "వర్గీకరణ వద్దు ఐక్యతే ముద్దు" అనే నినాధం తో బంద్ నిర్వహించారు. ఎస్సి లను వర్గాలు గా చేసి వారు విభజించి పరిపాలించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కుట్ర అని మాల సంఘాలు ఆరోపించాయి.ప్రతీ గ్రామం నుండి అధిక సంఖ్యలో ఎస్సీ నాయకులు, ప్రజలు పాల్గొని ప్రధాన కూడలిలో మానవహారం గా నిలబడి ప్రాణాలు అయినా అర్పిస్తాం వర్గీకరణ ఆపేస్తాం అంటూ నినాదలు హెూరేత్తించారు.ఈ కార్యక్రమం లో కొనుకు బాపూజీ,చింతా రామకృష్ణ,నాతి శ్రీనివాస్, పరమట శ్రీను, బళ్ళ శ్యామ్ కుమార్, మధుర రవి, కోకుకు రమేష్, పులుసుగంటి రాజేశ్వరి ప్రమోద్, వడ్డి గంగ, బొంతు శ్రీను, ముట్టబత్తుల సంతోష్,మండలం లో ఉన్న ఎస్సి నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఉప ముఖ్యమంత్రి పర్యటన
# కోసం ముమ్మర ఏర్పాట్లు

### ఎస్పీని కలిసిన జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు



రాజంపేట ఆగస్టు 21 : ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన విషయాలను రాజంపేట ఇంచార్జ్ ఎల్లటూరు శ్రీనివాసరాజు బుధవారం ఉన్నతాధికారులతో చర్చించారు. ఉమ్మడి కడప జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఈనెల 23న గ్రామసభ మరియు రాజంపేట నియోజకవర్గం అన్నమయ్య ప్రాజెక్టు వరద బాధితులు పరామర్శించడానికి పులపత్తూరు గ్రామానికి విచ్చేయుచున్న ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారి పర్యటన సందర్భంగా ఏర్పాట్లను పర్యవేక్షణలో భాగంగా రైల్వే కోడూరు పోలీస్ స్టేషన్లో ఎస్.పి విద్యాసాగర్ నాయుడు గారిని కలిసి ఉప ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన భద్రతాపరమైన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజంపేట అర్బన్ సి.ఐ ,రూరల్ సి.ఐ లు యల్లటూరు శ్రీనివాస రాజు గారిని కలిసారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు యల్లటూరు శివరామరాజు మరియు మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, వినోద్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ వద్దు ఐకమత్యమే ముద్దు.




పోరుమామిళ్ల, ఆగస్ట్ 21: సుప్రీంకోర్టు తీర్పును పునసమీక్షించాలని కడప జిల్లా పోరుమామిళ్లపట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నందు అంబేద్కర్ రాష్ట్ర సేన నిరసన వ్యక్తం చేయడం జరిగింది. అన్నదమ్ములాగా ఉన్న మాల మాదిగలను రాజకీయ కుట్రలో భాగంగా బిజెపి ప్రభుత్వం కుట్రకు పాల్పడుతోంది అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును వెంటనే పున సమీక్షించాలని, దళితుల మనోభావాలు దెబ్బతినకుండా కోర్టు వారు గ్రహించాలని అన్నారు.

### వీఆర్వోలు ప్రజలకు అందుబాటులో ఉండాలి
# తహసిల్దార్ ఉదయభారతి



బద్వేలు ప్రతినిధి ఆగస్టు 21 :ఆయా గ్రామాలకు సంబంధించిన వీఆర్వోలు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందించాలని తహసిల్దార్ ఉదయభారతి అన్నారు.బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలోఆమె విలేకరులతో మాట్లాడుతూప్రతి సోమవారం అన్ని శాఖల అధికారులు తాసిల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉంటార న్నారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఏర్పడితే పరిష్కరించుకోవాలని తెలిపారు. అనుమతులు లేకుండా ఎవరైనా మట్టి మరము తోలితే కఠిన చర్యలు చేపడతామన్నారు. అదేవిధంగా గ్రామాలలో ఏవైనా సమస్యలు ఏర్పడితే వెంటనే తమ దృష్టికి తేవాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అమర్నాథరెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఐను కలిసిన వైసీపీ నాయకులు



జమ్మలమడుగు ఆగస్టు :21జమ్మలమడుగు పట్టణంలోని పోలీస్ స్టేషన్కి నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన లింగప్పను, బుధవారం వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికారి ప్రతినిధి ఉప్పలపాటి యోబు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ సింగరయ్య, కౌన్సిలర్ కిరణ్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. జమ్మలమడుగులో జూదం, మట్కా, సారాకు ప్రజలు బానిసలు కాకుండా గ్రామాలలో పోలీసుల పర్యవేక్షణ ఎప్పటికప్పుడు చేపట్టాలని సీఐ లింగప్పకి కోరారు.

# వైద్య సిబ్బందికి రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు సిగ్గుపడాలి

### దేశవ్యాప్తంగా వైద్య సిబ్బంది రక్షణకు సమగ్ర చట్టం చేయాలని సిఐటియూ డిమాండ్
### అన్ని స్థాయిల్లో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలి




రాయచోటి ఆగష్టు 21: కలకత్తా ఆర్జీకార్ హాస్పిటల్ వైద్య విద్యార్థినిపై అత్యాచారం హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో వై యస్సార్ సర్కిల్ నందు నిరసన చేపట్టారుఈ సందర్భంగా దేశవ్యాప్తంగా వైద్య సిబ్బంది రక్షణకు సమగ్ర చట్టం చేయాలని, అత్యాచార నిందితులను, నిందితులను కాపాడాలనుకే వారికి కఠిన కారాగార శిక్ష విధించాలని, దేశంలో అన్ని స్థాయిల్లో లైంగిక వేధింపులు నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలని నినాదాలు ఇచ్చారుఈ ధర్నాని ఉద్దేశిస్తూ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు జిల్లా కార్యదర్శి డి. భాగ్యలక్ష్మి లు మాట్లాడుతూబెంగాల్ ప్రభుత్వం నిందితులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్న విషయాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నలలో స్పష్టమైందని తెలిపారు. ఆసుపత్రిలో జరుగుతున్న ఘోరాలు బయటికి రాకూడదనే ఉద్దేశపూర్వకంగానే వైద్య విద్యార్థిని హతమార్చడం కోసం అత్యాచారం చేశారని అనుమానం వ్యక్తం చేశారు. ఆసుపత్రి పై ముక దాడిని ప్రోత్సహించిన రాజకీయ నాయకులను, దాడి చేసిన వారిని తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నిర్భయ ఘటన తర్వాత కూడా వేలమంది మహిళలపై అత్యాచారాలు కొనసాగుతున్నాయని, ఈ ఘటనలకు పురుషాధిక్యత కలిగిన భావజాలం కారణంగా నిలుస్తుందని, మహిళలు ఇంటికే పరిమితం అవ్వాలి, ఇలాంటి బట్టలు ఎందుకు వేసుకోవాలి, ఆ టైం కి అక్కడ ఎందుకు ఉండాలి అనే ప్రశ్నలు విధించే వారందరిదీ అత్యాచార నిందితుల మనస్తత్వాలతో సరిపోలుతుందని తెలిపారు. మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బి వి రమణ హమాలీ సంఘం నాయకులు మాధవయ్య లు మాట్లాడుతూ బిల్ కేస్ భాను కేసులో అత్యాచార నిందితులను విడుదల చేసి సన్మానించిన ఘనత బిజెపి నాయకులకే చెందుతుందని, దేశానికి వన్నెతెచ్చిన రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడింది కూడా బిజెపి నాయకులేనని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు ఎన్ని చట్టాలు చేసినా అమలు చేసే రాజకీయ నాయకుల మెదళ్లలో విష పూరిత ఆలోచనలు ఉన్నప్పుడు ఇలాంటి ఘటనలు నిత్యకృత్యంగా మారతాయని, అత్యాచార రహిత భారత దేశాన్ని సాధించాలంటే పురుషాధిక్య మతోన్మాద భవజాలంపై నిత్య పోరాటాలు చేయాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ ప్రాజెక్టు అధ్యక్షులు వి.సిద్దమ్మనాయకులు విజయమ్మ శంకరమ్మసుహాషిణి హాజీరాలతో పాటు వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు

## విద్యార్థులు భోజనం చేసేందుకు చాపలు ఏర్పాటు చేయండి అనురాధ

### - జిల్లా విద్యాశాఖ అధికారి

.పోరుమామిళ్ల, ఆగస్ట్ 21: జిల్లా విద్యాశాఖా అధికారి అనురాధ బుధవారం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గిరినగర్ ప్రాథమిక పాఠశాల, కేజీబివి పాఠశాలలను తనిఖీ చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి సంబంధించి విద్యార్థులు భోజనం చేసేందుకు బంతి చాపలు ఏర్పాటు చేసుకోవాలసిందిగా హెడ్మాస్టర్లకు సూచించారు. ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి లెసన్ ప్లాన్ ల గురించి అడిగి తెలుసుకున్నారు. వెనుకబడిన విద్యార్థుల ప్రోగ్రెస్ కోసం తీసుకుంటున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. గిరినగర్ ప్రాథమిక పాఠశాలను ప్రాథమికోన్నత పాఠశాలగా మార్చేందుకు అవసరమయ్యే వసతులను పరిశీలించడం జరిగింది. కేజీబీవీ విద్యార్థినిలతో డిఈఓ ముఖాముఖి మాట్లాడారు. సీబీఎస్ఈ ఎగ్జామినేషన్ ఏర్పాట్ల గురించి పరిశీలించడం జరిగింది.



ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల విద్యాశాఖ అధికారి బాల అంకి రెడ్డి, హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 24న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మినీ జాబ్ మేళా

### జిల్లా ఉపాధి కల్పనాధికారి సురేష్ కుమార్

రాయచోటి, ఆగస్టు 21:-ఈనెల 24వ తేదీన రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉదయం 10 గంటలకు మినీ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పనాధికారి సురేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా నందు ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్ రాయచోటి, నందు జూనియర్ రిలేషన్షిప్ ఎగ్జిక్యూటివ్స్ గా పని చేయుటకు, ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంకు నందు

ప్రమోటర్స్ గా పని చేయుటకు మరియు నవభారత్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ నందు సేల్స్ రిప్రజెంటేటివ్స్ గా పని చేయుటకు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేసిన 18 నుంచి 30 సంవత్సరాల లోపు వారు అర్హులన్నారు. ఈ కంపెనీలలో ఎంపిక కాబడిన వారికి నెలకు 8వేల నుండి 25 వేల వరకు హోదాను బట్టి జీతం ఇవ్వబడునని, ఆసక్తిగల మహిళా మరియు పురుష అభ్యర్థులు మీ యొక్క విద్యార్హతలకు సంబంధించిన ధ్రువపత్రాలు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకొని ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు.

# విద్యార్థులు పోటీ తత్వం పెంపొందించుకోవాలి.

### - ప్రతిభ చూపిన విద్యార్థులకు 'అట్లాస్' లు అందజేత
### - ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి వెల్లడి.




సంబేపల్లి ఆగస్టు 21 :విద్యార్థులు చిన్ననాటి నుండే ఇతరులతో పోటీ పడినప్పుడే వారి ప్రతిభకు గుర్తింపు లభిస్తుందని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. బుధవారం ఉదయం సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6,7,8 తరగతుల విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ , క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రపంచ అట్లాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రపంచ అట్లాస్ పుస్తకాన్ని క్షుణంగా చదివి అర్థం చేసుకోవడం ద్వారా ప్రపంచ విహంగ వీక్షణాన్ని చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్, శంకరయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ సభ్యులకు ఇంటర్నేషనల్ అవార్డులు

రాయచోటి ఆగస్టు 21 :ఈ రోజు వైజాగ్ నావెల్టీ హోటల్ లో జరిగిన లయన్స్ ఇంటర్నేషనల్ మీటింగ్ లో లయన్స్ క్లబ్ లో కొత్త సభ్యులను చేర్పించినందుకు కొ-ఆర్డినేటర్ లయన్ పి.ఎస్.హరినాథ్ రెడ్డి,అధ్యక్షుడు లయన్ పి.శివా రెడ్డి లకు ఇంటర్నేషనల్ సెకండ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ లియోన్ చేతుల మీదుగా ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ అవార్డులను తీసుకోవడం జరిగిందని కొ ఆర్డినేటర్ లయన్ పి.ఎస్.హరినాథ్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ లయన్ గౌతమ్,1 వైస్ గవర్నర్ లయన్ గోపాల కృష్ణ, 2 వైస్ గవర్నర్ లయన్ వీరుపాక్షి రెడ్డి ఇంటర్నేషనల్ సభ్యులు పాల్గొన్నారు.




# రాజంపేట శాంతి యుతంగా బంద్ - విజయవంతం



రాజంపేట ఆగస్టు 21 :రాజంపేటలో ప్రారంభమైన భారత బంద్ ఏపీ ఎస్సీ ఎస్టీ వర్గీకరణకు అనుమతిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ చేపట్టిన రాజంపేట భారత్ బంద్ ఆర్టీసీ బస్టాండ్ నుండి బస్సులు బంద్ చేస్తూ మన్నూరు గవర్నమెంట్ స్కూలు గర్ల్స్ స్కూల్ జడ్పీ హైస్కూల్ జూనియర్ కాలేజ్ డిగ్రీ కాలేజ్

### వర్గీకరణ వద్దు - ఐక్యతే ముద్దు

అలాగే ఇంజనీరింగ్ కాలేజ్ అన్ని స్కూలును మోచివేసి ప్రశాంతంగా బంద్ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పొలంరెడ్డి మల్లికార్జున రాజంపేట మండలం దళిత సీనియర్ నాయకులు జోరేపల్లి భాస్కర మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగం సంజీవ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కొమ్మ ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కదిరిగాళ్ళ శాంతయ్య కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గోసాల దేవి అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జెట్టి చిరంజీవి, మాల మహానాడు రాజంపేట నియోజకవర్గ అధ్యక్షులు ఇరుపూరి శివయ్య, జై భారత్ నాయకులు పందికాళ్ళ జయరాం ఎస్ ఎస్ డి నాయకులు శెట్టిపల్లి శేఖర్ ఎస్ ఎస్ డి నాయకులు మోడపోతుల వెంకటరమణ అంబేద్కర్ సేవా సమితి డివిజనల్ నాయకులు జోరేపల్లి హరిబాబు రాయలసీమ జిల్లాల అధ్యక్షులు సింగల్ మాల రమణ పెనగలూరుమండల అధ్యక్షుడు బాలచంద్ర పెనగలూరు యూత్ అధ్యక్షులు కొరముట్ల హరి తదితరులు పాల్గొన్నారు

### టిడిపి బీసీ సాధికార సమితి
## పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్



సుండుపల్లి ఆగస్టు 21: ఈరోజు మధ్యాహ్నం టి సుండుపల్లి మండలం చిన్న గొల్లపల్లి గ్రామం రాసయ్య పల్లెకు చెందిన గురిగింజ కుంట రామాంజులు నాయుడు దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలు జల్లి శ్రద్ధాంజలి ఘటించిన టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు( గుట్ట బాబు)ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాజంపేట నియోజకవర్గ కమిటీ మెంబర్ గురిగింజకుంట రెడ్డి మల్లప్ప నాయుడు, కొటికే సుబ్బరామప్ప నాయుడు చలపతి నాయుడు మద్దె నరసింహనాయుడు ముద్దుశెట్టి రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

### రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్టీవో అధికారి ఐశ్వర్య రెడ్డి



విజయవాడ, ఆగస్టు,21:ఆర్టీవో అధికారిని వై.ఐశ్వర్య రెడ్డి విజయవాడ క్యాంపు కార్యాలయంలో రవాణా, క్రీడ యువజన శాఖ మంత్రివర్యులు మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందజేసారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు.

### గ్లోబల్ రిపబ్లికన్ పార్టీ సభ్యత్వ నమోదును ప్రారంభించిన రాష్ట్ర అధ్యక్షులు దాసరి చెన్నకేశవులు



కావలి ఆగస్ట్ 21: గ్లోబల్ రిపబ్లికన్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని భారతదేశం లోనే మొదటిసారిగా శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, కావలి పట్టణంలో రాష్ట్ర అధ్యక్షులు దాసరి చెన్నకేశవులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వేముల జనార్ధన్ మాట్లాడుతూ గ్లోబల్ రిపబ్లికన్ పార్టీలో సభ్యత్వం కొరకు రూ. 300 చెల్లించిన వారికి 5లక్షలు ప్రమాద భీమాతో పాటు పూర్తిస్థాయి అంగవైకల్యానికి 5లక్షలు, పాక్షిక అంగవైకల్యానికి 2.5 లక్షలు చెల్లించడం జరుగుతుందన్నారు. ప్రతి సభ్యునికి ఆర్థిక, అధికారిక, రాజకీయ, సామాజిక కార్యక్రమాలలో పార్టీ అండగా నిలబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎమ్. గిరీష్, పి. సాజిద్, డాక్టర్ సద్దాం మరియు కార్యవర్గ సభ్యులు సతీష్, చంటి, షఫీ తదితరులు పాల్గొన్నారు.



# పూజా హెగ్డే.. పొట్టి నిక్కరులో అలా..

టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా రాణించిన పూజా హెగ్డే పలు బ్లాక్ బస్టర్ చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. 'ముకుంద'తో తెలుగులో అడుగుపెట్టిన పూజా, దువ్వాడ జగన్నాథం,' అల వైకుంఠపురములో' వంటి సినిమాలతో పెద్ద విజయాలను అందుకుంది. కానీ ఇటీవల కాలంలో ఆమె కెరీర్ లో బిగ్ హిట్స్ ఏమి పడలేదు. ముఖ్యంగా బాలీవుడ్ వైపు అడుగులు వేసినప్పటికీ, 'కిసీ కా భాయ్ కిసీ కా జాన్' వంటి చిత్రాలు నిరాశను మిగిల్చాయి. తెలుగు చిత్రసీమలో కూడా రాధే శ్యామ్, ఆచార్య సినిమాలు ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవడంతో పూజా కెరీర్ కు సడన్ బ్రేక్ పడినట్లయింది. అయితే ఈ విధమైన పరిస్థితులను పూజా హెగ్డే పట్టించుకోకుండా, తన కెరీర్ ని తిరిగి సెట్ చేసుకునే ప్రయత్నాలు చేస్తోంది. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో మాత్రం పూజా తన స్టైలిష్ లుక్స్‌తో ఎప్పటికప్పుడు చర్చల్లో నిలుస్తోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో తరచూ కొత్త ఫోటోషూట్లను షేర్ చేస్తూ, మోడ్రన్ అవుట్‌ఫిట్స్‌తో తన అభిమానులను ఆకట్టుకుంటోంది. తన స్టన్నింగ్ లుక్స్‌తో ట్రెండింగ్‌లో ఉండడమే కాకుండా, డిఫరెంట్ ఫ్యాషన్ ఛాయిస్‌లతోనూ కొత్త యాంగిల్స్ లో కనిపిస్తోంది. తాజాగా పూజా హెగ్డే తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఓ ఫోటో మాత్రం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. చిన్న నిక్కరులో అలా ఫారెస్ట్ లో ప్రకృతిని ఆస్వాదిస్తూ కనిపిస్తోంది. ప్రస్తుతం ఆమె నార్త్ అమెరికాలో ఉన్నట్లు తెలుస్తోంది. స్టైలిష్ లుక్‌లో పూజా ఇచ్చిన పోజులు అభిమానుల మనసును దోచేశాయి. ఈ ఫోటోలపై నెటిజన్లు పాజిటివ్ గా స్పందిస్తున్నారు. కెరీర్ పరంగా చూస్తే, పూజా ప్రస్తుతం తమిళంలో సూర్యతో ఒక సినిమా చేయనుంది.

సినీ వాయిస్ CINEMA



# ఆత్రేయ మళ్ళీ అదే రిస్క్?

నాచురల్ స్టార్ నాని హీరోగా వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో తెరకెక్కి ఆగష్టు 30న ప్రేక్షకుల ముందుకి రాబోతున్న చిత్రం సరిపోదా శనివారం. డివివి దానయ్య నిర్మించిన ఈ సినిమాని పాన్ ఇండియా రేంజ్ లో ఐదు భాషలలో రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటికే మూవీ నుంచి వచ్చిన ట్రైలర్ కి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. దీంతో సరిపోదా శనివారం సినిమాపైన ఎక్స్ పెక్టేషన్స్ పెరిగాయి. కచ్చితంగా నాని కెరియర్ లో మరో 100 కోట్ల కలెక్షన్స్ చిత్రంగా ఈ మూవీ మారుతుందని అంచనా వేస్తున్నారు. దసరా, హాయ్ నాన్నల తర్వాత హ్యాట్రిక్ హిట్ ని ఈ చిత్రంతో అందుకోవాలని నాని అనుకుంటున్నారు. ఇదిలా ఉంటే సినిమాకి సుమారు 174 నిమిషాల 50 సెకండ్స్ రన్ టైం ఉందంట. సుదీర్ఘ రన్ టైం అనేది ఒక్కోసారి సినిమాలకి పాజిటివ్ అవుతుంది. ఒక్కోసారి అదే నెగిటివ్ అయ్యే ఛాన్స్ ఉంది. గతంలో సినిమా కథలని మూడు గంటల నిడివిలో చెప్పేవారు. తరువాత ఈ రన్ టైం క్రమంగా తగ్గిపోయి 2 గంటలకి వచ్చేసింది. 2-2:30 గంటల మధ్యలోనే ఇప్పుడు చాలా సినిమాలు ఉంటు న్నాయి. అయిన కూడా కొన్ని సినిమాలు కథ బాగా ల్యాగ్ ఉందనే విమర్శలని ఎదుర్కొన్నాయి. యానిమల్ సినిమా కథ నిడివి మూడు గంటలకి పైగా ఉన్న బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ప్రేక్షకులకి ఎక్కడా బోర్ కొట్టలేదు. గత నెల రిలీజ్ అయిన కల్కి మూవీ రన్ టైం కూడా 3 గంటలకి పైగానే ఉన్న సూపర్ హిట్ అయ్యింది. అదే భారతీయుడు 2 మూవీకి 3 గంటల నిడివి రన్ టైం మైనస్ అయ్యింది.



# హార్ట్ సింబల్‌తో అందమైన నిధి

సవ్యసాచి మరియు మిస్టర్ మజ్ను సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ నిధి అగర్వాల్. ఆ సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ప్రభావంను చూపించలేక పోయాయి. అయినా కూడా అందాల నిధి కి రామ్ కు జోడీగా ఇస్మార్ట్ శంకర్ లో పూరి జగన్నాథ్ దర్శకత్వంలో నటించే అవకాశం దక్కింది. ఆ సినిమా సూపర్ హిట్ అవ్వడంతో ఈ అమ్మడు టాలీవుడ్ లో బిజీ హీరోయిన్ గా మారి పోయింది. తెలుగు తో పాటు ఇతర భాషల సినిమాలు మరియు సిరీస్ ల్లో నటించడం ద్వారా ఈ అమ్మడు ప్రేక్షకులను అలరిస్తూ వస్తోంది. ప్రస్తుతం నిధి అగర్వాల్ హరి హర వీరమల్లు సినిమాతో పాటు ప్రభాస్ హీరోగా నటిస్తున్న రాజా సాబ్ లో కూడా నటిస్తోంది. ఒక వైపు పవన్ కళ్యాణ్ మూవీ లో మరో వైపు ప్రభాస్ మూవీ లో నటిస్తున్న నేపథ్యం లో ఫ్యాన్స్ సర్‌ప్రైజ్ అవుతున్నారు. ఈ స్థాయిలో స్టార్ హీరోలకు జోడీగా నటిస్తున్న అందాల నిధి అగర్వాల్ మరో వైపు సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్ గా అందమైన తన ఫోటోలను షేర్ చేస్తూ వార్తల్లో ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఒక ప్రముఖ కంపెనీ ఆండ్రాయిడ్ మొబైల్ ను ప్రమోట్ చేయడం కోసం, ఆ మొబైల్ యొక్క పిక్చర్ క్వాలిటీ ని చూపిస్తూ ఈ ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. హార్ట్ సింబల్ పెట్టి ఫోటో కు ఫోజ్ ఇచ్చిన నిధి అగర్వాల్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. గత ఏడాది కొన్ని కారణాల వల్ల ఎక్కువ సినిమాలు చేయలేక పోయిన ఈ అమ్మడు ప్రస్తుతం చేస్తున్న రెండు సినిమాల కారణంగా వరుసగా సినిమా ఆఫర్లు దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి అంటూ ఆమె సన్నిహితులు ఇంకా ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నిధి అగర్వాల్ తెలుగు లో చేసిన సినిమాలు గతంలో ఆమె అందాలను చూపించిన విషయం తెల్సిందే. తాజాగా షేర్ చేసిన ఈ ఫోటోలో పొట్టి గౌన్ లో కూడా చాలా అందంగా క్యూట్ గా నిధి అగర్వాల్ ఉంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. ముందు ముందు కూడా నిధి అగర్వాల్ ఇలాంటి అందమైన ఫోటో లను షేర్ చేయడం ద్వారా తప్పకుండా మరింత మంది స్టార్ హీరోల సినిమాల్లో నటించడం మాత్రమే కాకుండా టాలీవుడ్ లో టాప్ స్టార్ హీరోయిన్ గా నిలిచే అవకాశాలు ఉన్నాయి.

క్రీడా వాయిస్

## ఐసిసి అధ్యక్షునిగా ఏకగ్రీవానికి

# జై షా ప్రయత్నం

**27తో ముగియనున్న నామినేషన్లకు గడువు**
**నవంబర్‌తో బార్ క్లే పదవీకాలం పూర్తి**



అంతర్జాతీయ క్రికెట్‌మండలి (ఐసిసి) అధ్యక్షునిగా భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు (బిసిసిఐ) కార్యదర్శి జై షా ఏకగ్రీవానికి ప్రయత్ని స్తున్నట్లు సమాచారం. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ క్రికెట్ బోర్డులనుంచి ఎవ్వరూ అధ్యక్ష రేసులో లేకపోవడంతో జై షాకు లైన్ క్లియరైనట్లయ్యింది. ప్రస్తుత అధ్యక్షుడు గ్రెగ్ బార్ క్లే(న్యూజిలాండ్)పదవీ కాలం నవంబర్ 30తో ముగియనుంది. ఇప్పటికే రెండు దఫాలుగా బార్ క్లే ఐసిసి అధ్యక్షునిగా ఉన్నారు. దీంతో బిసిసిఐ కార్యదర్శి జై షా ఆ పదవిని అధిరోహించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. మిగతా దేశాల బోర్డుల నుంచి కూడా జై షాకు మద్దతు ఉండగా ఈ పదవికి పోటీపడేం దుకు ఇప్పటివరకు మరొకరు దరఖాస్తు చేసుకోలేదు. మూడోసారి పోటీ చేయా లనే ఆసక్తి తనకు లేనట్టు బార్ క్లే లేకపోవడంతో ఈ నెల 27తో ఈ విషయమై పూర్తి స్పష్టత రానుంది. ఐసిసి నిబంధనల ప్రకారం ఒక టర్మ్‌కు రెండేళ్లు చొప్పున మూడు పర్యాయాలు ఛైర్మన్‌గా ఉండొచ్చు. 2020 నుంచి బార్ క్లే ఐసిసి ఛైర్మన్‌గా కొనసాగు తున్నాడు. ఐసిసి ఛైర్మన్ ఎన్నికల్లో మొత్తం 16 మంది సభ్యులు ఓట్లు వేయాల్సి ఉంది. వారిలో 9మంది ఓట్లు ఎవరికి పడితే వారు ఐసీసీ ఛైర్మన్‌గా ఎన్నికవుతారు. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు మెంబ ర్లతో సహా మిగిలిన దేశాల క్రికెట్‌బోర్డులు కూడా జై షా వైపే ఉన్నట్టు సమా చారం. ప్రస్తుతం బిసిసిఐ కార్యదర్శిగా ఉన్న షాకు మరో ఏడాది పదవీ కాలం ఉంది. ఆ తర్వాత అతడు తప్పనిసరిగా బిసిసిఐ పదవుల నుంచి మూడేళ్ల పాటు తప్పు కోవాలి. గతంలో భారత్‌కు చెందిన జగన్మోహన్ దాల్మియా(1997-2000), శరద్ పవార్ (2010-12) ఐసిసి ఛైర్మన్‌గా పని చేశారు. జై షా ప్రస్తుతం ఐసిసి ఆర్థిక, వాణిజ్య వ్యవహారాల ఉప సంఘానికి అధ్యక్షుడిగా ఉన్నారు.

# బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలిటెస్ట్‌లో పాకిస్తాన్ 158/4

**ఆయుబ్, షకీల్ అర్ధసెంచరీలు.. బంగ్లాదేశ్‌తో తొలిటెస్ట్**



బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలిటెస్ట్‌లో పాకిస్తాన్‌జట్టు తడబడి నిలబడింది. టాస్ గెలిచి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన పాకిస్తాన్ తొలిరోజు ఆట ముగిసే సమయానికి 4వికెట్ల నష్టానికి 158పరుగులు చేసింది. 16పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడ్డ జట్టును సైమ్ ఆయుబ్(56), షకీల్(57) అర్ధసెంచరీలతో ఆదుకున్నారు. వీరిద్దరూ 4వ వికెట్‌కు 98పరుగులు జతచేసి ఆదుకున్నారు. తొలిరోజు ఆట చివరిరోజు ఓపెనర్ ఆయుబ్(56) ఔట్ కాగా.. వికెట్ కీపర్ రిజ్వాన్(24) ధనా ధన్ బ్యాటింగ్‌తో రాణించాడు. క్రీజ్‌లో రిజ్వాన్, షకీల్ ఉండగా.. మాజీ కెప్టెన్ బాబర్ అజామ్(0), కెప్టెన్ షాన్ మసూద్(6) నిరాశపరిచారు. బంగ్లాదేశ్ బౌలర్లు షోరిఫుల్ ఇస్లామ్, హసన్ మహ్మద్‌కు రెండేసి వికెట్లు దక్కాయి. పాకిస్తాన్‌తో రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ఆడేందుకు బంగ్లాదేశ్ ఈ పర్యటనకు వచ్చింది.



## ఇంగ్లండ్‌తో


# తొలి టెస్ట్

## శ్రీలంక 236ఆలౌట్

ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్‌లో శ్రీలంక జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 236పరుగులకు ఆలౌటైంది. 113పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడ్డ శ్రీలంకను కెప్టెన్ ధనుంజయ, ప్రియనాథ్ అర్ధసెంచరీలు చేసి ఆదుకున్నారు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక 6పరుగుల్లోపే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ తర్వాత కెప్టెన్ ధనుంజయ(74), లోయర్ ఆర్డర్ బ్యాటర్ ప్రియనాథ్(72) రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లు వోక్స్, బషీర్‌కు మూడేసి, అట్కిన్సన్‌కు రెండు, మార్క్ వుడ్‌కు ఒక వికెట్ దక్కాయి. అనంతరం ఇంగ్లండ్ తొలిరోజు ఆట ముగిసే సమయానికి వికెట్లేమీ నష్టపోకుండా 24పరుగులు చేసింది. డక్కెట్(13), లారెన్స్(9) క్రీజ్‌లో ఉన్నారు.

## టైటిల్ విజేతలు

# సిన్నర్, సబలెంక



టాప్ సీడ్ టెన్నిస్ ఆటగాడు, ఇటలీకి చెందిన జన్నిక్ సిన్నర్‌కు ఊరట లభించింది. నిషేధిత ఉత్ప్రేరకాలను తీసుకోవడంతో రెండుసార్లు పాజిటివ్ వచ్చిన సిన్నర్‌కు తాజాగా అంతర్జాతీయ టెన్నిస్ ఇంటిగ్రిటీ ఏజెన్సీ(ఐటిఐఎ) క్లీన్‌చిట్ ఇస్తున్నట్లు తాజాగా ప్రకటించింది. 2024 ఇండియన్ వెల్స్ మాస్టర్స్ టోర్నీ శాంపిల్స్‌లో తక్కువస్థాయిలో క్లోస్టెబోల్ మెటాబోలైట్ ఉన్నట్లు తేలింది. చిన్న గాయానికి మందు రావడం కారణంగా ఇలా జరిగిందని పరీక్షల్లో తేలింది. ఇక రెండోసార్లు డోప్ పరీక్షలకు ఉల్లంఘనలకు పాల్పడ్డాడు. ఈ క్రమంలో ఐటిఐఎ బుధవారం సమావేశమై స్పోర్ట్స్ నిబంధనలను అతడు అతిక్రమించలేదని, స్వతంత్ర ట్రిబ్యునల్ తీర్పునిచ్చింది. దీంతో అతడు వచ్చే వారం నుంచి ప్రారంభమయ్యే యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో బరిలో దిగేందుకు దారి సుగమమైంది. సిన్సినాటి ఓపెన్ ఫైనల్లో సిన్నర్ 7-6(7-4), 6-2తో స్థానిక ఆటగాడు టఫీని ఓడించి టైటిల్‌ను చేజిక్కించుకున్నాడు. ఇక మహిళల సింగిల్స్ టైటిల్ 3వ సీడ్, బెలారస్‌కు చెందిన సబలెంక కైవసం చేసుకుంది. ఫైనల్లో సబలెంక 6-3, 7-5తో 6వ సీడ్, అమెరికాకు చెందిన పెగూలాను ఓడించింది.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్ CINEMA
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com